ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:79 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం, అక్టోబర్ 25, 2026 పేజీలు:12 వెల:10రూ/-

## వైసీపీ పాలనలో మున్సిపాలిటీలు సర్వనాశనం..

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: జగన్ పాలనలో జరిగిన అతిపెద్ద విధ్వంసం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పట్టణాలు, పంచాయతీలకు రావాల్సిన నిధులను ఆయన సొంత పథకాలకు దారి మళ్లించడమేనని అశోక్ బాబు ఆరోపించారు. "నేపాల్‌లో భూకంపం వస్తే 15-20 సెకన్లలో ఎలా అతలాకుతలమైందో, జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిస్థితి కూడా అచ్చం అలాగే తయారైంది. మురుగు కాల్వల్లో చల్లడానికి బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని దుస్థితికి స్థానిక సంస్థలను దిగజార్చారు" అని ఆయన విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చిన వేల కోట్ల రూపాయలను దారి మళ్లించడంతో, కేంద్రమే నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లోకి నిధులు జమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది రాష్ట్ర పరపతిని ఢిల్లీ స్థాయిలో దెబ్బతీసిందని మండిపడ్డారు.

# కేసీఆర్ మాటలు నమ్మి జనం శ్మశానాలకు చేరారు

- కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు
యాద్రి ప్లాంట్‌తో లక్ష కోట్ల అవినీతికి కేసీఆర్ ప్లాన్ చేశారని ఆరోపణ
- విదేశీ బొగ్గు కోసమే దూరంగా ప్లాంట్ నిర్మాణం
- క్షుద్రపూజలు చేసేవాళ్లు నీతులు చెబుతున్నారంటూ హరీశ్‌పై విమర్శలు
- కేసీఆర్ కుటుంబం ఏ వ్యాపారాన్నీ వదల్లేదని ఆరోపణ



మిగతాది 2లో

# ఏపీ బ్రాండ్‌పై ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు

"2019-24 మధ్య విధ్వంసం పరాకాష్ఠకు చేరింది

- మేనకోడలి వివాహానికి ప్యాలెస్ ఇవ్వకుండా కంస మామలా మారారని సీఎం విమర్శ
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి రాజకీయ, నైతిక, కుటుంబ విలువలు లేవన్న చంద్రబాబు
- స్థానిక ఎన్నికల వేళ హింసను ప్రేరేపిస్తూ రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని ఆరోపణ



మిగతాది 2లో

# 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ

వ్యాట్‌ను ప్రస్తుతం ఉన్న 29 శాతం నుంచి 16 శాతానికి

- సీఎం విజయ్ కీలక నిర్ణయం.. ప్రశంసించిన కేంద్రం!
- తమిళనాడు సీఎం విజయ్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి ప్రశంసలు
- నిర్ణయాన్ని స్వాగతించిన ఇండిగో విమానయాన సంస్థ
- విమాన కనెక్టివిటీ, పర్యాటక రంగానికి ప్రయోజనం చేకూరే అవకాశం



హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్

మిగతాది 2లో

## సమగ్ర విచారణ జరిపించాలి

- పీసుమామిడి పేలుడు ఘటన.. వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి,ట్రైనెట్ న్యూస్: అల్లూరి జిల్లాలోని పీసుమామిడి పేలుడు ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక పరిహారం అందించాలన్నారు.పీసుమామిడి పేలుడు ఘటనపై వైఎస్ జగన్ స్పందిస్తూ..'ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ దుర్ఘటనలో కార్మికులతోపాటు ప్రభుత్వ టీచర్ సునీత కూడా మృతి చెందడం అత్యంత బాధాకరం.

# ధికారంలో ఉన్నప్పుడే పార్టీతో ఉంటారా



మిగతాది 2లో

## గచ్చిబౌలిలో 3.5 ఎకరాల్లో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు

- మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: గచ్చిబౌలిలో 3.5 ఎకరాల్లో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈరోజు (శనివారం) టీజీఎల్ఐపీసీ సమీక్షలో లెదర్ పరిశ్రమ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిజైనింగ్ నుంచి బ్రాండింగ్ వరకు ఆర్టిజన్లకు పూర్తిగా మార్గనిర్దేశం చేశారు. లెదర్ ఉత్పత్తులకు వాల్యూ యాడెడ్ చేసి మార్కెటింగ్‌కు సహకారం కల్పిస్తున్నామని వెల్లడించారు.రుక్మాపూర్‌లో పర్యావరణహిత చర్మశుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 1,000 మందికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.

మిగతాది 2లో

## అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనా శనం చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.

మిగతాది 2లో

## ద్రవ్యోల్బణంలోనూ తక్కువ ధరకే ఫుడ్..

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: ఖర్చులు పెరిగినప్పుడు సాధారణంగా మనలో చాలా మంది హోటళ్లు, రెస్టారెంట్లలో తినడం తగ్గిస్తారు. ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నం చేస్తారు. అదే సమయంలో తక్కువ ధరకు మంచి ఆహారం అందించే రెస్టారెంట్ల వైపు చూస్తారు. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 4.83 శాతం ఉండగా, సెప్టెంబర్‌లో అది 5.54 శాతానికి పెరిగింది.



ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం కూడా 5.97 శాతం



# నగరంలో నెలకొన్న నీటి ఎద్దడి

- పొదుపుగా వాడాలంటూ లౌడ్‌స్పీకర్లతో ప్రచారం
- ఎల్‌నినో ప్రభావంతో హైదరాబాద్‌లో తీవ్ర నీటి కొరత
- నీటి వృథాను అరికట్టాలని లౌడ్‌స్పీకర్లతో ప్రచారం
- రాష్ట్రంలో 27 శాతం తక్కువ వర్షపాతం నమోదు

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: హైదరాబాద్ నగరాన్ని తీవ్ర నీటి సంక్షోభం ఆందోళనకు గురిచేస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తగ్గడం, రిజర్వాయర్ల లో నీటిమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. తాగునీటి సరఫరాపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుండటంతో, నీటిని పొదుపుగా వాడుకోవాలని నగరంలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాయి.మణికొండలోని పంచవటి సాయి లక్ష్మి కాలనీలో ఒక వ్యక్తి సైకిల్‌పై లౌడ్‌స్పీకర్‌తో అవగాహన కల్పిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కార్లు, సెల్లార్లు, రోడ్లు, టెర్రస్‌లు శుభ్రం చేసేందుకు కుళాయి లేదా బోర్ నీటిని వృథా చేయవద్దని ఆయన నినదిస్తున్న తీరు, నగరంలో నెలకొన్న నీటి ఎద్దడి తీవ్రతను కళ్లకు కడుతోంది.రాష్ట్రంలో నెలకొన్న ఈ క్లిష్ట పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అంగీకరించింది. ఈ ఏడాది సాధారణం కంటే 27 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా రాష్ట్రంలోని 621

మిగతాది 2లో

# ఏపీ బ్రాండ్‌పై ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు

మొదటి పేజీ తరువాయి

**| బాబాయిని చంపిన నిందితులను కాపాడిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటమా అని ప్రశ్న**

**ఫ్యాక్షన్ మనస్తత్వం రాష్ట్రానికి ప్రమాదకరం అని ప్రజలు గ్రహించాలని సూచన**

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి రాజకీయ విలువలే కాదు, కనీస కుటుంబ, నైతిక విలువలు కూడా లేవని ముఖ్యమంత్రి చంద్రబాబు విరుచుకుపడ్డారు. సొంత మేనకోడలి వివాహ వేడుకకు బెంగళూరులోని యలహంక ప్యాలెస్ ఇచ్చేందు కు నిరాకరించడం ఎంతవరకు సబబని, ఇదేం చోద్యమని ప్రశ్నించారు. ఆస్తిలో చెల్లెలికి భాగం ఉన్నప్పటికీ, మేనకోడలి పెళ్లిని అడ్డుకుని 'కంస మామ'గా తయారయ్యారని విమర్శించారు. ఆస్తుల కోసం కన్న తల్లిని, సొంత చెల్లిని కూడా వేధిస్తున్నారని, ఆయన ఫ్యాక్షన్ మనస్తత్వం రాష్ట్రానికి ఎంత ప్రమాదకరమో ప్రజలు అర్థం చేసుకోవాలని చంద్రబాబు హితవు పలికారు.అమరావతిలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, ఈ మేరకు వ్యాఖ్యానించారు. "రాజకీయ ముసుగులో ఉన్న ఆ వ్యక్తి నిరంతరం అసత్యాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. బెంగళూరు నుంచి వచ్చి 'హిట్ అండ్ రన్' తరహాలో ప్రభుత్వంపై బురద చల్లి వెళ్లిపోతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే పనిగా పెట్టుకున్నారు" అని ధ్వజమెత్తారు.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతోందని ఆ పార్టీకి చెందిన మాజీ డిప్యూటీ స్పీకరే చెబుతున్నా, ఆ పార్టీ అధ్యక్షుడు మాత్రం హింస జరుగుతోందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో తమ పాలనలో 24 శాతం స్థానాలను ఏకగ్రీవం చేసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అప్పుడు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి, నాటి ఎన్నికల కమిషనర్‌నే బెదిరించి, ఆయన కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితిని కల్పించారని ఆరోపిం చారు. ప్రస్తుతం కూటమి పాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయని, 28 జిల్లాల్లో 9,829 ఎంపీటీసీ స్థానాలకు 51,902... 659 జెడ్పీటీసీ స్థానాల కు 5,724 నామినేషన్లు దాఖలు కావడమే ఇందుకు నిదర్శనమని చంద్రబాబు వివరించారు."రాజకీయాల్లో ఇలాంటి నేరస్థులను నేనెప్పుడూ చూడలేదు. క్రిమినల్స్‌ను రాజకీయాల్లోకి తెచ్చి నానా యాగీ చేస్తున్నారు. గొడ్డలి పార్టీ హింసకు ప్రేరేపిస్తుంటే, కూటమి మాత్రం శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. హింసకు ప్రతిహింస మా విధానం కాదు, అలా అని భయపడి వెన్నుచూపే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. పులివెందులలో ఎన్నడూ ప్రజాస్వామ్యం లేదని, ఎదురు మాట్లాడిన వారి గొంతు నొక్కేశారని, ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాతావరణం చూసి ఫ్రస్టేషన్‌తో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వారి కుతంత్రాలతో రక్తపాతం సృష్టించే ప్రయత్నాలను సాగనివ్వబోమని హెచ్చరించారు.గొడ్డలి పార్టీ అధ్యక్షుడి చుట్టూ సీబీఐ, ఈడీ కేసులు, అక్రమాస్తులు, మద్యం కుంభకోణాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన కారణంగా ఎంతోమంది అధికారులు, నేతలు జైలుకు వెళ్లారని తెలిపారు. "సొంత బాబాయిని చంపి, ఆ నేరాన్ని చెల్లెలిపై నెట్టే ప్రయత్నం చేశారు. నిందితుడిని అరెస్ట్ చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకున్న వ్యక్తి, ఈరోజు విలువల గురించి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాము ఎన్నికల సమయంలో కూడా సమీక్షలు నిర్వహిస్తుంటే, ఆయన మాత్రం విధ్వంసమే ధ్యేయంగా పెట్టుకున్నారని, ఇలాంటి వ్యక్తిగత కక్షలు, ఫ్యాక్షన్ మనస్తత్వం రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## ద్రవ్యోల్బణంలోనూ తక్కువ ధరకే ఫుడ్..



మొదటి పేజీ తరువాయి

అందిస్తోందని చెప్పారు. ధరలను భారీగా తగ్గించకుండా, ఎక్కువగా పెంచకుండా వినియోగదారులకు మంచి ఆహారం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.సెప్టెంబర్ త్రైమాసికంలో వెస్ట్‌లైఫ్ ఫుడ్‌వరల్డ్ మంచి వృద్ధిని నమోదు చేసింది. ఆదాయం నిరుటితో పోలిస్తే 16 శాతం పెరిగి రూ.747 కోట్లకు చేరింది. స్టోర్‌లో అమ్మకాలు 10. శాతం పెరిగాయి. కస్టమర్ల సంఖ్య ప్రతి నెలా రెండంకెల శాతంలో పెరిగింది. రెస్టారెంట్‌లో కూర్చొని తినే వారి అమ్మకాలు 17 శాతం పెరిగాయి. పార్సిల్, ఇతర మార్గాల్లో జరిగే అమ్మకాలు 15 శాతం పెరిగాయి. ధరల పెరుగుదల ఉన్నప్పటికీ.. మెక్‌డొనాల్డ్స్‌కు వస్తున్న కస్టమర్ల సంఖ్య పెరుగుతూనే ఉంది.

### రూ.99కే కస్టమర్లకు గాలం

వెస్ట్‌లైఫ్ గత సంవత్సరం నుంచే తక్కువ ధరలకు ఆహారం అందిస్తోంది. మొదట పశ్చిమ భారతదేశంలో రూ.99కే ఆహారం అందించి చూసింది. తర్వాత దక్షిణ భారతదేశంలో కూడా ఆ విధానాన్ని అమలు చేసింది. ఈ పథకంతో కొత్త కస్టమర్లను ఆకర్షించడంతో పాటు, ఇప్పటికే వచ్చిన వారు మళ్లీమళ్లీ రెస్టారెంట్‌కు వచ్చేలా చేయాలని కంపెనీ భావిస్తోంది.

## నగరంలో నెలకొన్న నీటి ఎద్దడి

మొదటి పేజీ తరువాయి

మండలాలకు గాను 324 మండలాల్లో భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోయాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. కొన్ని రిజర్వాయర్లలో నీటి నిల్వలు 20 శాతం కంటే తక్కువకు చేరుకున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారు. ప్రస్తుత తరుణంలో సాగునీటి కంటే ప్రజలు, పశువులు, ఇతర జీవరాశుల తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాల్లో 30 నుంచి 40 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని, 2027 జూలై వరకు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటమే తమ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, నీటి పొదుపు ఆవశ్యకతపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నీటి సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి కేంద్రం నుంచి ప్రశంసలు లభించాయి. రాష్ట్రంలోని విమానాశ్రయాల్లో విమాన ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతించారు. విమాన ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో విమానయాన సంస్థలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది. తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. చెన్నై విమానాశ్రయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై వ్యాట్‌ను ప్రస్తుతం ఉన్న 29 శాతం నుంచి 16 శాతానికి తగ్గించారు. రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో ఈ పన్నును 29 శాతం నుంచి కేవలం ఒక శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయం నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ కొనసాగుతుంది. రాష్ట్రంలోని నగరాల మధ్య విమాన సర్వీసులను పెంచడం, విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులను తగ్గించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలు. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. విమాన ఇంధనంపై వ్యాట్ తగ్గింపు విమానయాన రంగానికి స్వాగతించదగిన చర్య అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి విజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. విమాన ప్రయాణాన్ని మరింత చౌకగా మార్చేందుకు కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రయాణికుల ప్రయోజనాలే ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని అన్నారు. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కూడా తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి చర్యలతో విమాన మార్గాల అనుసంధానం మెరుగుపడుతుందని, రాష్ట్రంలో పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొంది. విమానయాన రంగం మరింత బలోపేతం కావడానికి, విమాన ప్రయాణం ఎక్కువ మందికి అందుబాటులోకి రావడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదపడతాయని అభిప్రాయపడింది. తమిళనాడులో విమాన ఇంధనంపై అధిక పన్నుల కారణంగా కొత్త విమాన సర్వీసులను ప్రారంభించేందుకు విమానయాన సంస్థలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు గతంలో వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా కోయంబత్తూరు, సేలం వంటి పారిశ్రామిక నగరాల నుంచి మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభించాలన్న డిమాండ్లు ఉన్నాయి. తాజాగా ప్రకటించిన పన్ను తగ్గింపుతో రాష్ట్రంలోని విమాన కనెక్టివిటీ మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. అయితే, ఈ నిర్ణయం వల్ల విమాన టికెట్ల ధరలు ఎంతమేర తగ్గుతాయన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## గచ్చిబౌలిలో 3.5 ఎకరాల్లో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

ఎస్సీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జమ్మికుంట, ఆర్మూర్‌లో ప్లగ్ అండ్ ప్లే ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో లిడ్ క్యాప్‌కు కేటాయించిన భూములపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

## ధికారంలో ఉన్నప్పుడే పార్టీతో ఉంటారా

**| కశ్మీరీల పట్ల భారత ప్రభుత్వ ఉద్దేశాలు సరిగా లేవన్న ఫరూఖ్**

**పాకిస్థాన్ వల్లే ప్రపంచానికి కశ్మీరీల గొంతు వినిపిస్తోందని వ్యాఖ్య**

**| లెఫ్టినెంట్ గవర్నర్ వద్ద ఏడాదిగా ఆరోగ్య శాఖ ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపణ**

**| ధైర్యంగా ఎదుర్కోకపోతే తుడిచిపెట్టుకుపోతారని ప్రజలకు పిలుపు**

**| అధికారంలో ఉన్నప్పుడే పార్టీతో ఉంటారా అంటూ కార్యకర్తలపై అసంతృప్తి**

### ఫరూఖ్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా కేంద్ర ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పాకిస్థాన్ వల్లే కశ్మీరీలు ప్రాణాలతో ఉన్నారని, కశ్మీరీల పట్ల భారత ప్రభుత్వం ఉద్దేశాలు సరిగా లేవని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ.. "అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తుతోంది. ఆ దేశం దౌత్య ప్రయత్నాల వల్లే ప్రపంచానికి కశ్మీరీల గొంతు వినిపిస్తోంది. అందుకే జమ్మూకశ్మీర్ ప్రజలు ఇప్పుడు బతికి బట్టకట్టగలుగుతున్నారు" అని అన్నారు.ప్రస్తుత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పనితీరుపై ఫరూఖ్ నిప్పులు చెరిగారు. ఆరోగ్య రంగానికి సంబంధించిన కీలకమైన ఫైళ్లు ఏడాదికి పైగా లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో చదివిన వైద్య విద్యార్థులు రెండేళ్లపాటు ఆసుపత్రుల్లో పనిచేయాలనే నిబంధన ఉందని, లేకపోతే రూ. 40 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని, ఈ ఫైల్‌పై కూడా ఏడాదిగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. ఒకప్పుడు వైద్య సంస్థల డైరెక్టర్లు, కమిటీలు నియామకాలు, పరికరాల కొనుగోళ్లపై నిర్ణయాలు తీసుకునేవారని, ఇప్పుడు ఆ అధికారాలన్నీ తొలగించారని ఆరోపించారు. "మీరు స్వయం ప్రతిపత్తిని అంతం చేశారు కదా అని నేను ఆయన్ను (లెఫ్టినెంట్ గవర్నర్) అడిగితే, నా ముఖం మీదే ఆయన దాన్ని అంగీకరించారు. ఇక ఢిల్లీ నుంచి ఎలాంటి న్యాయం ఆశించగలం?" అని ఫరూఖ్ పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కుల కోసం గొంతు విప్పాలని, ధైర్యంగా వారిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అలా చేయకపోతే తుడిచిపెట్టుకుపోతామని హెచ్చరించారు.పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "అధికారం ఉన్నప్పుడే పార్టీతో ఉంటారా? పదవుల కోసం విధేయత చూపవద్దు" అని హితవు పలికారు. తాను ప్రజలకు మాత్రమే కాదని, అల్లాకు కూడా జవాబు చెప్పాల్సి ఉంటుందని, అందుకే ప్రజల ముందు నిజమే మాట్లాడతానని ఫరూఖ్ అబ్దుల్లా .

## ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అమిత్ షా, సీఎం రేఖా గుప్తా.. శాంతిభద్రతలపై సమీక్ష

ఢిల్లీ, హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:దేశ రాజధానిలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇవాళ (శనివారం) ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయాన్ని (హెడ్‌క్వార్టర్స్) సందర్శించి సీనియర్ పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఎన్నికల సంఘంపై నిరసనలు: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు చేపడుతున్న ఆందోళనల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.నవంబర్ 1 రామ్‌లీలా మైదాన్ మెగా ర్యాలీ: సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి

## అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన వారే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయింది. కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2025 ఏప్రిల్‌లో మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్లలోనూ పరిస్థితి ఉందని చెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక ప్రకారం మూడు బ్యారేజీలను ఖాళీ చేయాలని నిర్ణయించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీరు నిలుపవద్దని ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల్లోనూ ఫౌండేషన్‌లో లోపాలు ఉన్నాయని చెప్పింది. ఫౌండేషన్ విషయంలో డీపీఆర్‌లో ఒకటి రాశారు.. నిర్మాణంలో మరొకటి చేశారు. బ్యారేజీల నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారు. అందువల్లే సమస్యలు తలెత్తాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో గేట్లు మూయవద్దని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. బ్యారేజీల గేట్లు మూయకుంటే పంపులు రన్ చేసే అవకాశమే లేదు. కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. బ్యారేజీ నిర్మాణానికి ఎంత కాంక్రీట్ అవసరమైందో.. అంత కాంక్రీట్ మరమ్మతులకు అవసరం" అని ఉత్తమ్ వివరించారు.

## కేసీఆర్ మాటలు నమ్మి జనం శ్మశానాలకు చేరారు

మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని అడ్డం పెట్టుకుని రూ. లక్ష కోట్ల భారీ అవినీతికి కేసీఆర్ డిజైన్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణానికి సూత్రధారి ప్రతిమా శ్రీనివాస్ అని ఆరోపించారు .ప్రపంచంలో ఎక్కడైనా ముడిసరుకు లభించే ప్రాంతంలోనే పరిశ్రమలు స్థాపిస్తారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం బొగ్గు లభించే చోట కాకుండా కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన దామరచర్లలో యాదాద్రి ప్లాంట్‌ను నిర్మించిందని విమర్శించారు. దీనివల్ల రూ.28 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం రూ.37,800 కోట్లకు పెరిగిందని, అంటే అదనంగా రూ.9,800 కోట్లు భారం పడిందని వివరించారు.40 ఏళ్లలో రూ. లక్ష కోట్ల అవినీతి కోసమే ఈ ప్లాంట్‌ను కేసీఆర్ డిజైన్ చేశారని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టును గ్రేడ్-9 బొగ్గుతో నడిచేలా రూపొందించి, ఏటా 14 మిలియన్ టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకునేలా ప్రణాళిక వేశారని మండిపడ్డారు. ఇంత పెద్ద అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని దామరచర్లలో గుంజకు కట్టేసి కొట్టినా తప్పులేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాకే ఒడిస్సాలోని నైనీ గని నుంచి బొగ్గు తెచ్చి రైతులకు విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై కూడా రేవంత్ ఘాటుగా స్పందించారు. "క్షుద్రపూజలు చేసేవాళ్లు కూడా నీతులు చెబితే తెలంగాణ ప్రజలు ఎలా నమ్ముతారు? మంత్రగాళ్లు, నేరగాళ్లను నమ్మాల్సిన పని లేదు" అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం ఇసుక, బొగ్గు, భూములు, డ్రగ్స్, గంజాయి, కొకైన్ ఇలా దేన్నీ వదల్లేదని ఆరోపించారు. ఆంధ్రాలోని కాలేజీలు, ఆసుపత్రులకు పాలు సరఫరా చేసే వ్యాపారం హరీశ్‌రావు చూసుకుంటే, విదేశీ విస్కీ వ్యాపారాన్ని సంతోష్ రావు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో 'టానిక్' పేరుతో ప్రత్యేక పర్మిషన్‌తో వ్యాపారం నడుపుతున్నారని, దేశంలో ఇలాంటి అనుమతి ఉన్నది అదొక్కటేనని రేవంత్ రెడ్డి విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరోనా మహమ్మారి సమయంలో కేసీఆర్ వ్యవహరించిన తీరు బాధ్యతారహితంగా ఉందని, ఆయన మాటలను నమ్మి ప్రజలు ప్రాణాలు కోల్పోయి శ్మశానాల పాలయ్యారని ఆరోపించారు. విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యతను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ, గత ఆరు నెలలుగా కరవు ముప్పు పొంచి ఉందని తమ ప్రభుత్వం అప్రమత్తం చేస్తూనే ఉందని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ కరవును సృష్టించిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వంటి నేతలు వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. విపత్తుల పట్ల తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే, బీఆర్ఎస్ నేతలు విమర్శలకు దిగడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ఈ సందర్భంగా కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ కేసీఆర్‌పై ఆయన విరుచుకుపడ్డారు. "2019లో కరోనా వ్యాప్తి సమయంలో కేసీఆర్ తానేదో ఒక శాస్త్రవేత్త అన్నట్టుగా బాధ్యతారహితంగా మాట్లాడారు. ఆయన మాటలను నమ్మిన అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయి శ్మశానాలకు చేరారు" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. విపత్తుల గురించి ప్రజలను ముందుగానే హెచ్చరించి, వారిని అప్రమత్తం చేయడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఆ బాధ్యతను నిర్వర్తిస్తుంటే, బీఆర్ఎస్ నేతలు దీనిని కూడా రాజకీయం చేయడంపై ఆయన మండిపడ్డారు.

# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

## ఉపాధి హామీ పనులు, జల సంరక్షణకు ప్రాధాన్యం: మంత్రి సీతక్క

**370 పనులకు ప్రాధాన్యం.. నవంబర్ 1 నుంచి పనుల ప్రారంభం**

**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 24:**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వీబీ--గ్రామ్‌జీ పథకం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద చేపట్టాల్సిన పనులపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో జల సంరక్షణ, ఉపాధి కల్పన, శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మొత్తం 370 పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ఎనిమిది నెలల కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను అక్టోబర్ 30వ తేదీలోగా సిద్ధం చేయాలని, నవంబర్ 1వ తేదీ నుంచి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేలా పనులను రూపొందించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులకు పొడి భూముల్లో సాగు చేసే పంటలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో పండే పంటలు, వర్షాధార వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రణాళికల్లో సర్పంచ్‌లను భాగస్వాములను చేయాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేయాలని అధికారులకు



దిశానిర్దేశం చేశారు.

**జాబ్ కార్డుల జారీలో జాప్యంపై కఠిన చర్యలు**

ఉపాధి హామీ పథకం కింద అర్హులైన వారికి జాబ్ కార్డులు జారీ చేయడంలో జాప్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజన కుటుంబాలకు జాబ్ కార్డుల జారీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల్లో 7 శాతం పని వాటాను తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను తగ్గించడంతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే ఆస్తులను నిర్మించడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. నిర్దేశించిన గడువులో మండల ప్రణాళికలను సిద్ధం చేసి, నవంబర్ 1 నుంచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాబ్ కార్డుల జారీలో నిర్లక్ష్యం, పనుల అమలులో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

# బోడుప్పల్‌లో రూ.3.22 కోట్లతో సిటీ బస్ టెర్మినల్

## 100 రోజుల్లో నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యం.. రోజుకు లక్ష మంది ప్రయాణికులకు సేవలు



**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 24:**

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర

**మహిళలకు ఉచిత ప్రయాణంతో రూ.12,888 కోట్ల ఆదా..**
**మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు**
**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రభుత్వ సంకల్పమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బోడుప్పల్ సర్కిల్--10, ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ వద్ద రూ.3.22 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిటీ బస్ టెర్మినల్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ టెర్మినల్ నిర్మాణాన్ని 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలతో నిర్మించనున్న ఈ టెర్మినల్ ద్వారా రోజుకు సుమారు లక్ష మంది ప్రయాణికులకు సేవలందించనున్నట్లు వెల్లడించారు.

**100 రోజుల్లో ఆధునిక బస్ టెర్మినల్**

బోడుప్పల్, ఫిర్జాదిగూడ ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా, ప్రజా రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సిటీ బస్ టెర్మినల్‌ను నిర్మిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కొత్త బస్ స్టేషన్‌కు ఫిర్జాదిగూడ, బోడుప్పల్ ప్రాంతాల పేర్లతోనే నామకరణం చేయనున్నట్లు వెల్లడించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో రూ.3.22 కోట్ల నిధులు కేటాయించి టెర్మినల్ నిర్మాణానికి తోడ్పాటునందించినందుకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక ప్రజలకు బస్సుల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు ప్రయాణికుల రద్దీని సమర్థంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**మహిళలకు ఉచిత ప్రయాణంతో రూ.12,888 కోట్ల ఆదా**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు 367 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు మొత్తం రూ.12,888 కోట్లు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. మహిళలకు ఆర్థికంగా తోడ్పడటంతో పాటు ప్రజా రవాణాను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం, ఆర్టీసీ సంస్థను పరిరక్షించడం, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**కొత్తగా 3,000 బస్సులు.. మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు**

ఆర్టీసీ సేవలను విస్తరించేందుకు ఇప్పటికే 3,000కు పైగా కొత్త బస్సులను కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణహిత ప్రజా రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు.

పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతూ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆధునిక రవాణా సదుపాయాల విస్తరణతో నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత సమర్థంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం**

ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల అంశంపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

ప్రయాణికుల సౌకర్యాలు, సంస్థ ఆర్థిక పరిరక్షణ, కార్మికుల సంక్షేమం అనే మూడు ప్రధాన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులో మంత్రి ప్రయాణం**

బస్ టెర్మినల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, వజ్రేష్ యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణించారు.

ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం, నగరంతో పాటు శివారు ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడం, పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించడం ద్వారా మెరుగైన రవాణా సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ -ఎంపీ రఘునందన్ రావు



**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 24:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు చేసుకోవడం ఆపేసి గ్రామాల్లో సోలార్ పానెళ్లను ఏర్పాటు చేస్తే.. కనీసం వచ్చే సంవత్సరం అయినా కరెంట్ కోతలు ఉండవని.. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సెక్రటేరియట్‌లో సీఎం లిఫ్ట్, ఇంట్లో ఏసీ కూడా పనిచేయని పరిస్థితి వస్తోందని ఎంపీ రఘునందన రావు హెచ్చరించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని.. ఒకదానిపై మరోటి విమర్శలు చేసుకుంటాయి తప్ప అభివృద్ధి చేయాలనే ఆలోచన వాటికి లేదు. కరెంటు ఇవ్వడం లేదు. సూర్యుడు ఉచితంగా కరెంటును ఇస్తున్నాడు కదా.. ప్రతి ఇంటి మీద రెండు కిలోవాట్ల సోలార్ పెట్టమని ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఎందుకు చెప్పడం లేదు. 50% ఇళ్ల మీద సోలార్ అమర్చితేనే.. పంచాయతీ నిధులు ఇస్తామని ఎందుకు చెప్పడం లేదు. ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ అమరికపై కేంద్రప్రభుత్వం 60% సబ్సిడీ ఇస్తుంది కదా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వినియోగించుకోవట్లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు కాలువలు కట్టలేదు. గత ముఖ్యమంత్రికి ఆ కాంట్రాక్టర్ దోస్తు. ఈ ముఖ్యమంత్రికి కూడా ఆ కాంట్రాక్టర్ దోస్తే. మరి అందరు దోస్తులయితే దుబ్బాక కాలువలు ఎవరు తవ్వుతారు' అని ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

## నవంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**-దేశంలో ఎక్కడా లేని విధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకొచ్చాంలిలి**
**-రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోంది**
**-గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 24:**

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై నవంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన టీపీసీసీ లీగల్ సెల్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, అదే సమయంలో కఠినమైన బాధ్యతలతో కూడుకున్నదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తాను కూడా న్యాయవాద వృత్తిలోకి రావాలని భావించినప్పటికీ ఆ అవకాశం నెరవేరలేదని చెప్పారు. న్యాయవాద వృత్తి నుంచి వచ్చిన అనేక మంది రాజకీయాల్లో రాణించారని, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

**రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. దేశంలో వెలువడుతున్న కొన్ని న్యాయస్థానాల తీర్పులను చూసి ఆశ్చర్యం కలుగుతోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తన జేబు సంస్థగా ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను కూడా ఇష్టానుసారంగా వినియోగిస్తోందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడటం ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేందుకు న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

న్యాయవాదుల సంక్షేమానికి ప్రాధాన్యం

న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని టీపీసీసీ చీఫ్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకొచ్చామని పేర్కొన్నారు. న్యాయవాదుల భద్రత, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులకు అందించే స్టైపెండ్లను పెంచుకునే అంశంపై కూడా దృష్టి సారించాలని సమావేశంలో పేర్కొన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ముందంజ**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 80 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని చెప్పారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సామా రామ్మోహన్, సర్వోత్తమ్‌ను గెలిపించాలని మహేశ్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి న్యాయవాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

## న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ

**-జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 24:**

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి



పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రిగారు వెల్లడించారు. జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

# రైల్వే భద్రతకు నిఘా ఆధారిత పోలీసింగ్

## ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ, రాష్ట్ర పోలీసుల సమన్వయంపై దృష్టి రైల్‌మదద్ వేదికతో జీఆర్‌పీ సిబ్బంది అనుసంధానం

**న్యూఢిల్లీ, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 24:**

రైల్వే ప్రయాణికుల భద్రతను బలోపేతం చేసేందుకు నిఘా ఆధారిత పోలీసింగ్‌తో పాటు రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ), రాష్ట్ర పోలీసుల మధ్య మరింత సమన్వయం అవసరమని జీఆర్‌పీ చీఫ్‌ల ఎనిమిదో అఖిల భారత సదస్సు పేర్కొంది. ఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన ఈ సదస్సు అక్టోబర్ 23న ముగిసింది.

ఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ సోనాలి మిశ్రా అధ్యక్షతన జరిగిన సదస్సులో రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ సతీశ్‌కుమార్, బోర్డు సభ్యులు, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జీఆర్‌పీ చీఫ్‌లు పాల్గొన్నారు. రైల్వే భద్రతలో ఎదురవుతున్న సవాళ్లు, ఉత్తమ విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు.

ప్రయాణికులఫిర్యాదులపరిష్కారాన్నిమెరుగుపరిచేందుకు సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (క్రిస్) ద్వారా జీఆర్‌పీ సిబ్బందిని రైల్‌మదద్ వేదికతో అనుసంధానించడం సదస్సులో ప్రధాన అంశంగా నిలిచింది. దీనివల్ల సకాలంలో సమాచార మార్పిడి, ఫిర్యాదుల పర్యవేక్షణ, సంబంధిత విభాగాల స్పందన మరింత మెరుగుపడనుంది.

దక్షిణ మధ్య రైల్వే ప్రవేశపెట్టిన 'పింక్ పెట్రోల్: ఐస్ ఇన్ ది స్కై, శక్తి ఆన్ ది గ్రౌండ్' కార్యక్రమాన్ని సదస్సులో వివరించారు. మహిళా సిబ్బంది నేతృత్వంలో డ్రోన్లతో నిఘా, 'శక్తి' వ్యవస్థ కింద



వేగంగా స్పందించే బృందాలను సమన్వయం చేసే ఈ విధానంపై చర్చించారు.

రైళ్లపై రాళ్లదాడుల నివారణకు సమస్యాత్మక ప్రాంతాల్లో గస్తీ పెంపు, పటిష్ఠ నిఘా, నిందితులపై కఠిన చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. యువతకు అవగాహన కల్పించడం, స్థానిక సమాజంతో కలిసి ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం, ఆర్‌పీఎఫ్--జీఆర్‌పీ సమన్వయాన్ని పెంచడంపై దృష్టి సారించారు.

దీపావళి, ఛఠ్ తదితర పండుగల సమయంలో ప్రయాణికుల రద్దీ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక కీలకమని సదస్సు పేర్కొంది. ఉత్తర రైల్వే ఢిల్లీ డివిజన్ అధికారులు ఢిల్లీ పోలీసులు, జీఆర్‌పీ, ఢిల్లీ మెట్రో అధికారులతో చేపడుతున్న సమన్వయ చర్యలను వివరించారు. సీసీటీవీ పర్యవేక్షణ, ప్రకటనలు, బారికేడ్లు, ప్రత్యేక నిరీక్షణ ప్రదేశాలు, కంట్రోల్‌రూమ్‌ల ద్వారా ప్రయాణికుల రాకపోకలను సురక్షితంగా నిర్వహించడంపై చర్చించారు.

మధ్య రైల్వే పుణె డివిజన్ అమలు చేస్తున్న 'ప్రాజెక్ట్ దిశ' కూడా సదస్సులో ప్రస్తావనకు వచ్చింది. రైల్వే పట్టాల సమీపంలో నివసించే పిల్లలకు విద్యా, వినోద కార్యక్రమాలతో పాటు భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, స్థానిక ప్రజల సహకారంతో రాళ్లదాడులు, దొంగతనాలు, అనధికారికంగా పట్టాలు దాటడం వంటి ప్రమాదకర చర్యలను నిరోధించేందుకు కృషి చేస్తున్నారు.

ఆర్‌పీఎఫ్--జీఆర్‌పీ సంయుక్త శిక్షణ, విద్రోహ చర్యల నివారణ, మాదకద్రవ్యాల గుర్తింపునకు సంబంధించినసమాచారాన్ని తక్షణమే పంచుకోవడం వంటి అంశాలపైనా చర్చించారు. డిజిటల్ ఆధారాల నిర్వహణ, ప్రామాణిక విధానాలు, నిఘా సమాచార మార్పిడి, దర్యాప్తు సామర్థ్యాలు, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రయాణికుల్లో విశ్వాసం పెంచేలా మర్యాదపూర్వకంగా, వృత్తినిబద్ధతతో పోలీసులు వ్యవహరించాలని రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ సతీశ్‌కుమార్ సూచించారు. సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, అన్ని విభాగాల సమష్టి కృషితో భద్రతా సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. రైల్వే భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు నిఘా ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ముగింపు ప్రసంగంలో ఆర్‌పీఎఫ్ డీజీ సోనాలి మిశ్రా పిలుపునిచ్చారు.

# నీటితో నడుచు బైక్!.. ఒక లీటర్ నీటితో ఏకంగా 500 కి.మీ. ప్రయాణం!




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

సిరిసిల్ల:తెలంగాణ రాష్ట్రంలోని సిరిసిల్లకు చెందిన శంకర్ గౌడ్ అనే సామాన్య వ్యక్తి తన ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. నేడు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో, వాటికి ప్రత్యామ్నాయంగా ఆయన ఒక అద్భుతమైన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు. కేవలం ఒక లీటర్ నీటితో ఏకంగా 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ఒక వినూత్న బైకును ఆయన విజయవంతంగా తయారు చేశారు. పర్యావరణానికి ఎంతో అనుకూలంగా ఉండే ఈ సరికొత్త ప్రయోగం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**ఇంధనంగా నీటిలోని హైడ్రోజన్ - ప్రత్యేక సాంకేతికత:**

సాధారణ మోటార్ సైకిళ్ల మాదిరిగా పెట్రోలును దహనం చేసే విధానానికి భిన్నంగా, ఈ ప్రత్యేక బైకులో నీటిలోని హైడ్రోజన్‌ను ప్రధాన ఇంధనంగా వినియోగించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించారు. ఈ బైక్ రోడ్డుపై ప్రయాణించే సమయంలో ఎలాంటి హానికరమైన పొగను వెలువరించకపోగా, ఇంధన దహనానికి బదులుగా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను విడుదల చేయడం ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన విశేషం అని ఆవిష్కర్త శంకర్ గౌడ్ తెలిపారు.ప్రస్తుత కాలంలో వాయు కాలుష్యం మానవాళికి పెద్ద ముప్పుగా మారుతున్న నేపథ్యంలో, కాలుష్య రహిత రవాణా వ్యవస్థకు ఈ బైక్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ వినూత్న ప్రయోగాన్ని విజయవంతం చేసిన శంకర్ గౌడ్‌ను స్థానికులు, పర్యావరణ ప్రేమికులు మరియు పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు. ప్రభుత్వాలు మరియు ఆటోమొబైల్ సంస్థలు ఇలాంటి వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో పెట్రోల్ కష్టాలు పూర్తిగా తొలగిపోతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సూర్యవంశం క్షత్రియ వడ్డెర రాజులు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

సూర్యవంశం క్షత్రియ వడ్డెర రాజులు సమాజంలో అన్ని రంగాలలో సముచిత స్థానం సంపాదించుకోవాలని, ముఖ్యంగా విద్య, ఉద్యోగం మరియు రాజకీయ రంగాలకు సంబంధించిన ప్రతి ఒక్క ఫలాన్ని మనమందరం పూర్తిగా దక్కించుకోవాలని అత్యంత బలమైన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సమాజంలో మన అభ్యున్నతికి, సంక్షేమానికి ఈ రంగాలు అత్యంత ప్రధానమైనవని అభివర్ణించారు. మనమందరం ఎంచుకునే రాజకీయ పార్టీలు వేర్వేరుగా ఉండవచ్చు, మన వ్యక్తిగత అభిప్రాయాలు భిన్నంగా ఉండవచ్చు, కానీ మనందరి అంతిమ ఆశయం మరియు గమ్యస్థానం మాత్రం ఒక్కటే కావాలని స్పష్టం చేశారు. మన జాతి అభివృద్ధి కోసం రాజ్యాధికారమే మన ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా మనం బలపడినప్పుడే సమాజంలో మన హక్కులను పూర్తిగా సాధించుకోగలమని పేర్కొన్నారు.

మనవారంతా భారతీయ జనతా పార్టీ (బీజేపీ), తెలుగు దేశం పార్టీ (టీడీపీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) వంటి వేర్వేరు రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ, మనమంతా ఒకే కుటుంబమనే భావన కలిగి ఉండాలని సూచించారు. ఒకవేళ మనవారిలో ఎవరికైనా ఎలాంటి పరిస్థితులలోనైనా




అన్యాయంగా లేదా అక్రమంగా దాడులు జరిగితే, పార్టీలకు అతీతంగా బాధితులకు అండగా మనమందరం సంఘటితమై నిలబడతామని, వారికి ఎల్లప్పుడూ అండగా తాము ముందుంటామని భరోసా ఇచ్చారు.

– మీ తురకా రామారావు

# వెబ్‌సైట్ ద్వారా ఓటు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

స్థానిక సంస్థల ఎన్నికల పర్వం సమీపిస్తున్న తరుణంలో పల్నాడు జిల్లాలోని ఓటర్ల సౌలభ్యం కోసం జిల్లా యంత్రాగం అత్యంత కీలకమైన మరియు ప్రయోజనకరమైన సూచనను వెలువరించింది. ఓటర్లు ఎవరినీ సంప్రదించకుండా, ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందో ఆన్‌లైన్ ద్వారా చాలా సులభంగా తెలుసుకునే వెసులుబాటును కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా అధికారికంగా తెలిపారు. ఎన్నికల పోలింగ్ రోజున ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఉండేందుకు, ఓటర్లు అందరూ ముందస్తుగానే తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వివరాలను పరిశీలించుకుని రాబోయే ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఓటర్లు తమ పోలింగ్ కేంద్రం వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ డిజిటల్ ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా ఓటర్ల కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా కోరారు.

# అభ్యర్థులు, ఓటర్లకు పూర్తి రక్షణ కల్పిస్తాం: డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీశ్ కుమార్ గుప్తా అత్యంత కీలకమైన ప్రకటన చేశారు. ఎన్నికల సమయాన బరిలో నిలిచే అభ్యర్థులకు మరియు ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటర్లకు ఎలాంటి భయం లేని వాతావరణాన్ని సృష్టించి పూర్తి స్థాయి రక్షణ కల్పిస్తామని ఆయన గట్టి భరోసా ఇచ్చారు.

?రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను అత్యంత ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు మరియు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఇటీవల చోటుచేసుకున్న పద్నాలుగు హింసాత్మక ఘటనలపై ప్రస్తుతం అత్యంత లోతైన దర్యాప్తు జరుగుతోందని డీజీపీ వెల్లడించారు. ఈ దర్యాప్తు ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు పదిహేడు మంది వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని, వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు




జరగకుండా ఉండేందుకు, శాంతిభద్రతలను పూర్తిగా అదుపులో ఉంచేందుకు భారీ స్థాయిలో అదనపు బలగాలను రంగంలోకి దించి మోహరించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఈ ఎన్నికల వేళ ఎవరైనా సరే చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేసినా, అల్లర్లకు పాల్పడినా లేదా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి అతిక్రమించినా ఎంతటివారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదని, వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.

# రైతుల వ్యధ మరియు పెరుగుతున్న ధాన్యం, బియ్యం ధరలపై తీవ్ర ఆవేదన

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

ఆంధ్రప్రదేశ్‌లోనూ మరియు దేశవ్యాప్తంగానూ రైతులు పండించే పంటకు సరైన గిట్టుబాటు ధర లేకతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ధాన్యానికి తగిన ధర రాక రైతులు అల్లాడిపోతున్నప్పటికీ ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు దళారులకు, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలుకొమ్ముకాస్తున్నాయనిప్రజలుమండిపడు తున్నారు. రైతులకు మాత్రం ఎలాంటి గిట్టుబాటు ధర దక్కడం లేదు కానీ, బహిరంగ మార్కెట్‌లో బియ్యంధర మాత్రం విపరీతంగా పెరిగిపోతోంది. అసలు బియ్యానికి ఈ స్థాయిలో ధరలు ఎందుకు పెరుగుతున్నాయని, ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్‌లో ఒక మునుపటి బస్తా మూడు వేల రూపాయల వరకు అమ్ముడవుతున్నా,కార్పొరేట్ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

ఇప్పటికే వరుస కరువు కాటకాలతో రైతాంగం అల్లాడిపోతుంటేప్రభుత్వాలుకనీసంపట్టించు కోవడం లేదని, కనీసం బియ్యం ధరలను కూడా







నియంత్రించలేకపోతున్నాయి.రైతులకు రావలసిన గిట్టుబాటు ధరను ఇవ్వకుండా, నిల్వలను స్టాక్ పెట్టి కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనివల్ల సామాన్య మానవుడు ఇవాళ కనీసం బియ్యం కొనుగోలు చేయలేని దుర్భర పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ఈ సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఐదు ఎకరాలు, పది ఎకరాలు పొలం ఉన్న రైతులు కూడా రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఎన్నో తిప్పలు పడితేనే ఎరువులు ఇస్తున్నారు. ప్రైవేటు మార్కెట్‌లో ఎరువుల ధరలను విపరీతంగా పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారే తప్ప కనీసం రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మేలుకుని, దేశవ్యాప్తంగా మరియు ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పెరుగుతున్న బియ్యం ధరలను అరికట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని ప్రజలు మరియు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రైతులకి ధాన్యం గిట్టుబాటు ధర లేదు, కానీ బహిరంగ మార్కెట్‌లో 25 కిలోల బియ్యం సంచిని రూ. 2000 లకు అమ్ముతున్నారు. ఈ విధంగా బియ్యం ధరలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా కార్పొరేటర్లకి కొమ్ము కాస్తున్నట్టే కదా అని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.

# నేడు జిల్లా పరిషత్ ప్రాంతీయ ప్రాదేశిక నియోజకవర్గ (జడ్పీటీసీ), మండల పరిషత్ ప్రాంతీయ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) నామినేషన్ల పరిశీలన

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల నిర్వహణ కీలక దశకు చేరుకున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వార్తకు సంబంధించిన పూర్తి

**వివరాలు ఇలా ఉన్నాయి:**

నామినేషన్ల పరిశీలన ప్రక్రియ: రాష్ట్రంలో జిల్లా పరిషత్ ప్రాంతీయ ప్రాదేశిక నియోజకవర్గ (జడ్పీటీసీ), మండల పరిషత్ ప్రాంతీయ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) స్థానాలకు గతంలో దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియను అధికారులు నేడు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు.

భారీగా దాఖలైన నామినేషన్లు: ఈ స్థానిక సంస్థల ఎన్నికల కోసం అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. కేవలం మండల పరిషత్ ప్రాంతీయ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) స్థానాలకే 40 వేలకు పైగా, అలాగే జిల్లా పరిషత్ ప్రాంతీయ ప్రాదేశిక నియోజకవర్గ (జడ్పీటీసీ) స్థానాలకు 3 వేలకు పైగా నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

**ఉపసంహరణ గడువు:** దాఖలైన నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27వ తేదీ వరకు గడువు విధించబడింది.

తుది జాబితా ప్రకటన: నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే అదే రోజున (ఈ నెల 27న) బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాను




అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు. ఎన్నికల నిర్వహణలో ఈ ఘట్టం అత్యంత కీలకమైనదని అధికారులు పేర్కొన్నారు.

# జిలెటిన్ స్టిక్స్ పేలి ఐదుగురు మృతి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అనంతగిరి మండల పరిధిలోని పినకోట ప్రాంతంలో జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

పినకోట వద్ద రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనుల్లో భాగంగా కొండను సులభంగా తొలగించడానికి అధికారులు, సిబ్బంది జిలెటిన్ స్టిక్స్ అమర్చారు. కొండను తొలగించేందుకు ఏర్పాటు చేసిన ఈ జిలెటిన్ స్టిక్స్ ఎవరి ఊహకు అందకుండా ఒక్కసారిగా అకస్మాత్తుగా పేలిపోయాయి. ఈ భారీ పేలుడు దాటికి చుట్టుపక్కల ప్రాంతం దద్దరిల్లింది.



ఈ అత్యంత ప్రమాదకరమైన పేలుడు ధాటికి అక్కడికక్కడే ఐదుగురు దుర్మరణం చెందారు. మృతిచెందిన వారిలో ఒక టీచర్, ఒక డ్రైవర్, ముగ్గురు కూలీలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిని అధికారులు గుర్తించారు. విశాఖపట్నానికి చెందిన సునీత, దేవరాపల్లికి చెందిన మణి, చీడికాడకు చెందిన నారాయణరావు, కడపకు చెందిన పవన్ కుమార్‌తో పాటు మరొక డ్రైవర్ ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.

ప్రమాద వార్త తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు మరియు రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసి, జిలెటిన్ స్టిక్స్ పేలుడుకు అసలు కారణాలు ఏమిటి అనే కోణంలో అధికారులు సమగ్ర విచారణ జరుపుతున్నారు.

# మైతాపూర్ కనకదుర్గ దేవి ఆలయం శ్రీగిరి గనేగుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ పనులను ప్రారంభించిన సభ్యులు.





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలో మైతాపూర్ గ్రామంలో శ్రీగిరి గుట్ట పైన ఉన్న శ్రీ కనకదుర్గ దేవాలయ ఆవరణలో ఉన్నటువంటి ఆలయం చుట్టూ శ్రీ గిరి గుట్ట కొండ చుట్టూ భక్తులకు నడక మార్గం సుగమం ఉండేందుకు దారిని నడక మార్గమును ఈరోజు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ క్యాసునూరి మఠం జగదీశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు చేసికొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ పనులను ప్రారంభం చేశారు.

తమిళనాడులోని అరుణాచలం ఆంధ్ర ప్రదేశ్ లోని సింహాచలం తెలంగాణలోని కొండగట్టులలో గిరి ప్రదక్షిణలుచేసి భక్తులు చాలావరకు గిరిప్రదక్షిణలు చేసివారుమొక్కులుతీర్చుకుంటున్నారు.

సోమవారం పౌర్ణమి నుంచి మైతాపూర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవాలయ శ్రీ గిరిగుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ ప్రారంభం చేసి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై గిరిప్రదక్షిణను విజయవంతం చేయాలని కోరారు. శ్రీగిరి గుట్టపై ఉన్నటువంటి కనకదుర్గాదేవి ఆలయం పట్టింది బంగారమై కోరిన కోరికలు తీర్చే దుర్గమ్మ వారి మరో విజయవాడలో ఉన్న ఇంద్రకీలాద్రి అమ్మవారి లాగా మరో విజయవాడ లాగా పిలిచే మైతాపూర్ లోని శ్రీగిరిగుట్ట ఇంద్రకీలాద్రి పై ఉన్న కనకదుర్గ దేవి ఆలయం భక్తుల కొంగుబంగారమై భక్తులు కోరిన కోరికలు తీర్చే మనసులో అనుకున్న కోరికలు తీర్చే అమ్మవారి రూపంలో దర్శనమిస్తూ శ్రీ గిరి గుట్ట ఆలయమునకు జగిత్యాల జిల్లాలోని భక్తులు ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి వివిధ గ్రామాల నుంచి చాలామంది భక్తులు పాల్గొంటారు. శ్రీగిరిగుట్ట చుట్టూ ప్రదక్షిణ లు చేస్తే బాగుంటుందని ఈ ప్రదక్షిణ మార్గంలో భక్తులు త్వరలో అష్ట లింగాల ఏర్పాటు చేస్తున్నట్లు కూడా తెలిపారు గిరిప్రదక్షిణను ఎప్పుడూ భక్తులు ఎలాంటి పాదరక్షలు ధరించకుండా భక్తిశ్రద్ధలతో చేసినట్లయితే వారి కోరిన కోరికలు ఫలితాన్ని ఇస్తాయని తెలిపారు. గిరి ప్రదక్షిణ ఏరోజైనా భక్తిశ్రద్ధలతో చేయవచ్చునని కానీ పౌర్ణమి రోజులలో చేయడం అత్యంత విశేషంగా భావించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగలింగారెడ్డి, భూష గంగ మల్లయ్య, పాలడుగు లింగారెడ్డి,శివ నీతి కిష్టయ్య, దుంపల స్వామి రెడ్డి, పాలడుగు అనిల్ రెడ్డి, అనుమల్ల సత్యనారాయణ, వంగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఆర్టీసీ జేఏసీ - ఆర్టీసీ యాజమాన్యం చర్చలు విఫలం




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ ఆర్టీసీ జేఏసీ మరియు ఆర్టీసీ యాజమాన్యం మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఈ సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

చర్చలు విఫలం: ఏపీ ఆర్టీసీ జేఏసీ మరియు ఆర్టీసీ యాజమాన్యం మధ్య జరిగిన ముఖ్యమైన చర్చలు ఎటువంటి ఒప్పందం కుదరక విఫలమయ్యాయి.

ప్రైవేట్ టెండర్ల రద్దు డిమాండ్: రాష్ట్రంలో ప్రతిపాదించిన 1,450 విద్యుత్ బస్సుల ప్రైవేట్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని జేఏసీ యాజమానిని తీవ్రంగా డిమాండ్ చేసింది.

ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహణ: కొత్తగా ప్రవేశపెట్టే విద్యుత్ బస్సులను ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా, ఆర్టీసీ సొంత సిబ్బందితోనే నడపాలని వారు స్పష్టంగా పేర్కొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకం: ప్రజా రవాణా వ్యవస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటుపరం చేయవద్దని జేఏసీ తేల్చిచెప్పింది.

## ఏపీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ లేనట్లేనా?



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

**షెడ్యూల్ సవరణ:** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఏపీఎస్ఈసీ) వంద మున్సిపాలిటీల ఎన్నికల షెడ్యూల్‌ను సవరించింది.

**పోలింగ్ వాయిదా:** అక్టోబర్ 28న జరగాల్సిన పోలింగ్‌ను నవంబర్ 1వ తేదీకి వాయిదా వేశారు.

ఓట్ల లెక్కింపు: నవంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

నామినేషన్లకు మరో అవకాశం: నామినేషన్ల సమయంలో జరిగిన అడ్డంకులు, దాడుల ఘటనలను దృష్టిలో ఉంచుకుని నాలుగు పట్టణ స్థానిక సంస్థల్లో అభ్యర్థులకు నామినేషన్లు దాఖలు చేసేందుకు మరో అవకాశం కల్పించారు.

అధికారుల నివేదికల ఆధారంగా: జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నివేదికల ఆధారంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## నేడు ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి పయనం కానున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి: ఢిల్లీ ప్రయాణం: సీఎం చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 2:40 గంటలకు ఢిల్లీకి బయలుదేరనున్నారు. వివాహవేడుకకుహాజరు:ఈపర్యటనలోభాగంగాసుప్రీం కోర్టున్యాయమూర్తినివాసంలోజరగనున్నప్రత్యేవివాహ వేడుకకుముఖ్యమంత్రిచంద్రబాబుహాజరుకానున్నారు. వ్యక్తిగత కార్యక్రమం: ఈ పర్యటన కేవలం వ్యక్తిగత కార్యక్రమం కోసం మాత్రమే అని సమాచారం. తిరుగు ప్రయాణం: నిర్ణయించిన కార్యక్రమాలను ముగించుకున్న అనంతరం, చంద్రబాబు రాత్రికి తిరిగి అమరావతిలోని తన ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు.

## ఏపీలో సర్ ప్రక్రియ పూర్తి.. రేపు ఓటర్ల తుది జాబితా ఖరారు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల కోసం ఓటర్ల జాబితాసవరణప్రక్రియచాలాప్రతిష్టాత్మకంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలకమైన ముసాయిదా మరియు సవరణ ఘట్టం తుది దశకు చేరుకుంది. రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ దాదాపుగా పూర్తయినట్లు ఎన్నికల సంఘం వర్గాలు వెల్లడించాయి.

ఈ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లు, మార్పులు పూర్తికావడంతో, రాబోయే రోజున (రేపు) ఓటర్ల తుది జాబితాను అధికారికంగా ఖరారు చేయనున్నారు. ఈ ఖరారైన జాబితా ఆధారంగా తదుపరి ముద్రణ కార్యక్రమాలు వేగవంతం కానున్నాయి. ముద్రణ ప్రక్రియ ప్రారంభం: ఓటర్ల తుది జాబితా ఖరారైన తర్వాత ఎల్లుండి నుండి రాష్ట్రవ్యాప్తంగా జాబితా ముద్రణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమవుతుంది. అధికారులకు పంపిణీ: ముద్రించిన ప్రతులను ఈ నెల 29వ తేదీ నాటికి సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు తుది జాబితా చేరుతుంది. **అధికారిక విడుదల:** ఈ అన్ని ప్రక్రియలు పూర్తయిన తర్వాత, ఈ నెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల తుది జాబితాను అధికారులు అధికారికంగా విడుదల చేయనున్నారు. కొత్త ఓటర్లు తమ పేర్లు పరిశీలించుకోవడానికి ఈ జాబితా ఎంతో ఉపయోగపడనుంది.

## నాదెండ్లలో యువకుడిపై కత్తితో దాడి



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

గుంటూరు జిల్లా నాదెండ్ల మండల కేంద్రంలో స్నేహితుల మధ్య తలెత్తిన చిన్న వివాదం తీవ్రరూపం దాల్చి రక్తపాతానికి దారితీసింది. ఈ ఘోర సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

వివాదానికి అసలు కారణం: ధనుష్ ప్రేమించిన యువతి గురించి గోపికృష్ణ తోటి వారి వద్ద కొద్దిరోజులుగా అసభ్యకరంగా మాట్లాడుతూ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ధనుష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

నిలదీసేందుకు వెళ్లిన వైనం: తన ప్రేమించిన యువతిపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని, అసభ్యకర వ్యాఖ్యలను నిలదీసేందుకు ధనుష్ తన స్నేహితుడైన జాన్ పీటర్‌తో కలిసి గోపికృష్ణ దగ్గరికి వెళ్లారు.

కత్తితో కిరాతక దాడి: ఈ విషయమై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరుగుతున్న సమయంలో, గోపికృష్ణ క్షణికావేశంలో ఊగిపోయి తన వద్ద ఉన్న కత్తితో ధనుష్ మరియు జాన్ పీటర్‌లపై విచక్షణారహితంగా దాడి చేశాడు.

తీవ్ర గాయాలు మరియు ఆసుపత్రికి తరలింపు: ఈ దాడిలో ధనుష్, జాన్ పీటర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో పడివున్న క్షతగాత్రులను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి (GGH) తరలించారు.

పోలీసుల దర్యాప్తు: ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మెట్ పల్లి ఆర్టిసి బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

**-బస్టాండ్‌లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి..అదనపు బస్ ప్లాట్‌ఫాంల ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తా..-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..**





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణం ఆర్టీసీ బస్టాండ్‌ను, ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు.

ముందుగా మెట్పల్లి బస్టాండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బస్టాండ్ పరిసరాలను పరిశీలించి, అక్కడి పారిశుద్ధ్య నిర్వహణపై ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెట్పల్లి బస్టాండ్ నుంచి ప్రతిరోజూ సుమారు 20 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, ఇంత పెద్ద సంఖ్యలో ప్రయాణికులు వచ్చే బస్టాండ్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.

ఈ బస్టాండ్ ప్రస్తుతం పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా లేదని, అదనపు బస్ ప్లాట్‌ఫాంల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని స్వయంగా కలిసి అదనపు ప్లాట్‌ఫాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేస్తానని తెలిపారు. బస్టాండ్‌లోని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రయాణికులకు నిరంతరం నీటి సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి సౌకర్యం, ప్రయాణికులు కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు, బస్టాండ్ ఆవరణలో చెత్త పేరుకుపోకుండా నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు.

అనంతరం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించి పరిశీలించారు.

## జగిత్యాలఅభివృద్ధిపనుల,సమస్యలపరిష్కారంపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చర్చ







ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి జగిత్యాల మున్సిపల్ పరిధి, నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కేంద్రంలో రూ.235 కోట్లతో నిర్మిస్తున్న 450 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వైద్య విద్యార్థులకుహాస్టల్‌వసతులుత్వరగాఅందుబాటులో కి వచ్చేలా పనులను పర్యవేక్షించాలని కలెక్టర్‌ను కోరారు.బీర్పూర్ మండలంలో కస్తూర్బా పాఠశాల ప్రస్తుతం అద్దెభవనంలోకొనసాగుతున్నందున ,అందుబాటులో ఉన్న నూతన భవనంలోకి పాఠశాలను మార్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రోళ్లవాగు ప్రాజెక్టు పూర్తికి అవసరమైన 46 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు అప్పగించాల్సి ఉన్నందున, సంబంధిత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ప్రాజెక్టు పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ, నూకపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.జగిత్యాల పట్టణంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను ప్రజా అవసరాలకు వినియోగించే అంశంతో పాటు, దరూర్ క్యాంపు రామాలయం సమీపంలోని మైదానాన్ని మున్సిపల్ కి కేటాయించే అంశంపై చర్చించారు. దరూర్ క్యాంపు మైదానం చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, నిధులు మంజూరు కు కలెక్టర్ సానుకూలంగాస్పందించారు.

జగిత్యాల మున్సిపాలిటీ పరిధిని చుట్టుపక్కల గ్రామాలను కలుపుతూ విస్తరించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. విస్తరించిన మున్సిపల్ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరై, వివిధ సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన అంశాలతో ఏజెండాను రూపొందించే విధంగా సమావేశంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు

కమిషనర్ సత్య ప్రణవ్ కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్ దుమల రాజ్ కుమార్ నాయకులు చందా పృథ్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుభాష్,ఎం ఆర్ ఓ రామ్మోహన్,సర్పంచుల ఫోరంబీర్పూర్‌రాజగోపాల్‌రావు,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బిజెపి మండల మరియు పట్టణ ఇంచార్జిలను నియమించిన . జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

## -రాయికల్ పట్టణ ఇన్చార్జిగా వేముల శ్రీనివాస్ మండల ఇన్చార్జిగా కల్లెడ ధర్మపురి నియకమకం





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

జగిత్యాల జిల్లాలో పార్టీని ప్రతిష్టం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మండల మరియు పట్టణ ఇంచార్జిలను నియమించారు. రాయికల్ మండల ఇన్చార్జిగా కళ్యాణ ధర్మపురి పట్టణ అధ్యక్షుడిగా వేముల శ్రీనివాస్ ఎంపిక చేయడం పార్టీ గురించి స్పష్టమైన ప్రతిష్టమైన ఆలోచనలతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని పార్టీ మా పై ఉంచిన నమ్మకాన్ని ముందుకెళ్తే తీసుకెళ్తామని కల్లెడ ధర్మపురి అన్నారు

జిల్లాలోని బిజెపి ఇన్చార్జిలు గా కోరుట్ల టౌన్ గుశీటుక సదాశివుడు, కోరుట్ల రూరల్ కోట్ల డాక్టర్ అనుప్ రావు, మెట్పల్లి టౌన్ రుద్ర శ్రీనివాస్ మెట్పల్లి రూరల్ సుధావేణి మహేష్, ఇబ్రహీంపట్నం పూదరి అరుణ, మల్లాపూర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జగిత్యాల అర్బన్ గట్టుపల్లి మానస, జగిత్యాల రూరల్ పాత రమేష్, జగిత్యాల టౌన్ మేదరి అశోక్ , రాయికల్ టౌన్ వేముల శ్రీనివాస్, రాయికల్ రూరల్ కల్లెడ ధర్మపురి, సారంగాపూర్ ఏనుగు ముత్యంరెడ్డి, బీర్పూర్ మత్యనారాయణ ధర్మపురి టౌన్ గాంద్ర ప్రసాద్, ధర్మపురి రూరల్ జీవన్ రావు,బుగ్గారం కస్తూరి సత్యం గొల్లపల్లి ఓరుగంటి చంద్రశేఖర్ అద్వకేట్,వెలుగటూరు మరిపెల్లి సత్యం, పెగడపల్లి గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, ఎండపల్లి మంచి రాజేష్,ధర్మారం కొమ్ము రాంబాబు లను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తెలిపారు

వివిధ మండల మరియు పట్టణ ఇంచార్జిలుగా నియామకం అయిన వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

## జగిత్యాల బిజెపి మండల మరియు పట్టణ ఇంచార్జిలను నియమించిన . జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

**-రాయికల్ పట్టణ ఇన్చార్జిగా వేముల శ్రీనివాస్ మండల ఇన్చార్జిగా కల్లెడ ధర్మపురి నియకమకం**



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

జగిత్యాల జిల్లాలో పార్టీని ప్రతిష్టం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మండల మరియు పట్టణ ఇంచార్జిలను నియమించారు. రాయికల్ మండల ఇన్చార్జిగా కళ్యాణ ధర్మపురి పట్టణ అధ్యక్షుడిగా వేముల శ్రీనివాస్ ఎంపిక చేయడం పార్టీ గురించి స్పష్టమైన ప్రతిష్టమైన ఆలోచనలతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని పార్టీ మా పై ఉంచిన నమ్మకాన్ని ముందుకెళ్తే తీసుకెళ్తామని కల్లెడ ధర్మపురి అన్నారు

జిల్లాలోని బిజెపి ఇన్చార్జిలు గా కోరుట్ల టౌన్ గుశీటుక సదాశివుడు, కోరుట్ల రూరల్ కోట్ల డాక్టర్ అనుప్ రావు, మెట్పల్లి టౌన్ రుద్ర శ్రీనివాస్ మెట్పల్లి రూరల్ సుధావేణి మహేష్, ఇబ్రహీంపట్నం పూదరి అరుణ, మల్లాపూర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జగిత్యాల అర్బన్ గట్టుపల్లి మానస, జగిత్యాల రూరల్ పాత రమేష్, జగిత్యాల టౌన్ మేదరి అశోక్ , రాయికల్ టౌన్ వేముల శ్రీనివాస్, రాయికల్ రూరల్ కల్లెడ ధర్మపురి, సారంగాపూర్ ఏనుగు ముత్యంరెడ్డి, బీర్పూర్ మత్యనారాయణ ధర్మపురి టౌన్ గాంద్ర ప్రసాద్, ధర్మపురి రూరల్ జీవన్ రావు,బుగ్గారం కస్తూరి సత్యం గొల్లపల్లి ఓరుగంటి చంద్రశేఖర్ అద్వకేట్,వెలుగటూరు మరిపెల్లి సత్యం, పెగడపల్లి గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, ఎండపల్లి మంచి రాజేష్,ధర్మారం కొమ్ము రాంబాబు లను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తెలిపారు

వివిధ మండల మరియు పట్టణ ఇంచార్జిలుగా నియామకం అయిన వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం , అక్టోబర్,25, 2026
www.trinetnews.com

# భారత రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదగాలి: సీఎం రేవంత్ రెడ్డి
## రక్షణ, స్పేస్, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణలో అపార అవకాశాలు

**-త్వరలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0 విడుదల**
**-2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ లక్ష్యంలిలిల**
**-డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్**








**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
భారతదేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రక్షణ రంగంతో పాటు స్పేస్, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సు, డ్రోన్ టెక్నాలజీ వంటి కీలక రంగాల్లో తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పరిశ్రమల ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థలు, స్టార్టప్‌లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్షా ఎక్స్‌పో–2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రక్షణ రంగానికి చెందిన భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, అంతర్జాతీయ స్థాయిలో చర్చలు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, పెట్టుబడులకు అవకాశాలు కల్పించడమే రక్షా ఎక్స్‌పో లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికగా తీర్చిదిద్దాలన్నది తన ఆలోచనగా పేర్కొన్నారు.

**రక్షణ రంగానికి హైదరాబాద్ వ్యూహాత్మక కేంద్రం**
భారతదేశంలో హైదరాబాద్ వ్యూహాత్మకంగా కీలకమైన స్థానంలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అత్యంత సురక్షితమైన నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్‌లో అనేక ప్రముఖ పరిశోధనా సంస్థలు, రక్షణ రంగ సంస్థలు ఉన్నాయని తెలిపారు. భారత సైన్యం, వైమానిక దళాలకు సంబంధించిన కీలక వ్యూహాత్మక కేంద్రాలు ఇక్కడ ఉన్నాయని గుర్తుచేశారు.
దక్షిణ భారతదేశంలో సముద్రతీరం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అయినప్పటికీ, భారత నౌకాదళానికి రాష్ట్రం కీలకమైన సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యంత తక్కువ పౌనఃపున్యాల (ూాఫీ) నౌకాదళ రాడార్ కేంద్రం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. రక్షణ రంగంలో ప్రపంచస్థాయి సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణకు అనుకూలమైన పారిశ్రామిక, విద్యా వాతావరణం ఉందని చెప్పారు. డీఆర్డీఓ , హాల్ , బీడీఎల్ , మిధాని, టాటా సంస్థలు, ఎయిర్‌బస్, సాఫ్రాన్, స్కైరూట్, లాక్‌హీడ్ మార్టిన్, భారత్ ఫోర్జ్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు.

**నైపుణ్య మానవ వనరులే ప్రధాన బలం**
రక్షణ, ఏరోస్పేస్ రంగాల అభివృద్ధికి అత్యంత నైపుణ్యం కలిగిన యువత అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలో ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీ, ఐఎస్‌బీ, బిట్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ూుజం) అభివృద్ధి చేశామని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తున్న ఇంక్యుబేటర్లు, నైపుణ్యవంతులైన యువత, సాంకేతిక పరిజ్ఞానం రక్షణ పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**దిగుమతుల నుంచి ఎగుమతుల దిశగా భారత్**
యుద్ధానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి, అధునాతన రక్షణ సాంకేతికతను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదగాలని సీఎం ఆకాంక్షించారు. రక్షణ రంగంలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా భారత్ నిలవాలంటే దేశీయ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యుద్ధం కోసం మాత్రమే కాకుండా, శాంతిని పరిరక్షించేందుకు కూడా రక్షణ సామర్థ్యాలు అవసరమని పేర్కొన్నారు. శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి దేశానికి వ్యూహాత్మక ఆధిక్యాన్ని అందిస్తుందని వివరించారు.
ఈ దార్శనికతను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పెద్ద ఎత్తున కృషి చేస్తోందని, అయితే మరిన్ని విజయాలు సాధించేందుకు పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలని కోరారు.

**తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి**
తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో గతేడాది తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతానికి పైగా ఉండగా, దేశ స్థూల జాతీయోత్పత్తి (+ఙూ)లో రాష్ట్రం ఐదు శాతం వాటాను అందిస్తోందని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.
ఈ లక్ష్య సాధనలో రక్షణ ఉత్పత్తుల తయారీ, ఏరోస్పేస్, వాటి అనుబంధ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ (ూజువీం), సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ూవీజుం) ఒకే వేదికపైకి వచ్చి భాగస్వామ్యాలను పెంపొందించుకునేందుకు రక్షా ఎక్స్‌పో ప్రధాన వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల ప్రతినిధులు, రక్షణ దళాల ఉన్నతాధికారులు, భద్రతా రంగ నిపుణులు, స్టార్టప్‌లు వినూత్న ఆలోచనలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**పెట్టుబడులకు సంపూర్ణ సహకారం**
తెలంగాణలో పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయంగా, సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. తెలంగాణలో పాలసీ పెరాలసిస్ లేదని, అభివృద్ధి పట్ల స్పష్టమైన విధానం, దృఢ సంకల్పం, ముందుకు సాగాలనే తపన ఉన్నాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే రూపొందించుకున్న ప్రణాళికలను రెట్టింపు చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. లక్ష్యాల సాధనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. తెలంగాణను పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0లిలిను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విధానం తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని చెప్పారు.

**డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం**
గతేడాది తొలిసారిగా నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి మరింత భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులందరినీ ఆహ్వానించారు. తెలంగాణలో రక్షణ, స్పేస్, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సు, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. భారతదేశాన్ని రక్షణ రంగంలో ప్రపంచంలోనే అగ్రగామి శక్తిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణను దేశ రక్షణ పరిశ్రమకు ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రక్షణ రంగ నిపుణులు, భారత సాయుధ దళాల అధికారులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు .

# హెడ్ కానిస్టేబుల్ బాబురావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెంబెర్ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ గడపాలే బాబురావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తాము తోడుగా ఉంటామని తెలిపారు.
బాబురావు అకాల మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే అన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేసుకున్నారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో భైంసా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హెచ్. పుండ్లిక్, తానూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పవార్ సాయినాథ్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, బెంబెర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చుక్కబొట్ల జ్యోతి లక్ష్మణ్, వడగావ్ గ్రామపంచాయతీ సర్పంచ్ కదా గోవిందరావు పటేల్, ఉమ్రికే గ్రామపంచాయతీ సర్పంచ్



మారుతి పటేల్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వానల్ పహాడ్‌లో నీటి సంరక్షణకు శ్రీకారం!

**- ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి.. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలి**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వృథాను అరికట్టాలని వానల్ పహాడ్ గ్రామ పంచాయతీ ప్రతినిధులు గ్రామస్థులకు సూచించారు. గ్రామంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని వివరించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని, బోర్ల వద్ద రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి నీటి నిల్వలను పెంచుకోవాలని సూచించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే భవిష్యత్తులో నీటి కొరతను కొంతవరకు నివారించవచ్చని తెలిపారు.
గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో నీటి ఎద్దడి



తీవ్రంగా ఉండటంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని,భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని పంచాయతీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలంలో కురిసిన ప్రతి చినుకును ఒడిసిపట్టి భూమిలోకి ఇంకిస్తే బోర్లు, బావుల్లో నీటి మట్టం పెరుగుతుందని వివరించారు.
ఇళ్లలోని నల్లాలకు ఆన్‌ఆఫ్ సదుపాయం ఏర్పాటు చేసుకుని, అవసరమైనంత మేరకే నీటిని వినియోగించాలని కోరారు. నల్లాల ద్వారా నీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి సంరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పిల్లల నుంచి పెద్దల వరకు నీటి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, నీటిని పొదుపుగా వాడే అలవాటు చేసుకోవాలని సూచించారు.
గ్రామంలో నీటి వనరులను కాపాడుతూ, భూగర్భ జలాలను పెంపొందించి వానల్ పహాడ్‌ను నీటి స్వయం సమృద్ధి గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామంలోని చెరువులు, కుంటలు, వాగులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త వేయకుండా కాపాడుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి వినోద్, ఉపసర్పంచ్ సాయరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, కారోబార్ నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాలల సమస్యల పరిష్కారానికి అధికారులకు వినతి పత్రం అందజేత

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
తాడేపల్లి: గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని, పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎ.పి.జె. అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సభ్యులు అధికారులకు వినతి పత్రం అందజేశారు.తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామంలో అక్టోబర్ 24న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి బాలల సంరక్షణ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలల పార్లమెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు, పిల్లలకు ప్రభుత్వం కల్పించాల్సిన వసతులపై చర్చించి, సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ.. పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా పిల్లల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, జ్ఞానం, భాషా నైపుణ్యాలు పెరుగుతాయని వివరించారు. మొబైల్ ఫోన్లు, టీవీలకు పిల్లలు ఎక్కువ సమయం కేటాయించకుండా, పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.కొలనుకొండ గ్రామంలో పిల్లల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, అప్పటివరకు కనీసం రెండు, మూడు దినపత్రికలు అందుబాటులో ఉంచాలని కోరుతూ మహిళా పోలీస్ రాధికకు బాలల పార్లమెంట్



సభ్యులు వినతి పత్రం అందజేశారు.
ప్రతి నెలా నిర్వహించే బాలల పార్లమెంట్ సమావేశాల ద్వారా పిల్లలు తమ సమస్యలను చర్చించి, అవసరమైన సందర్భాల్లో గ్రామ బాలల సంరక్షణ కమిటీ సభ్యుల సహకారంతో అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారని నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు, మహిళా పోలీస్ రాధిక, ఆశా కార్యకర్తలు, బాలల పార్లమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ముఖ్య గమనిక

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
దుగ్గిరాల మండలాల అగ్రిగోల్డ్ బాండ్ల పరిశీలన ఈ నెల 28 నుంచి 31 వరకు గుంటూరు జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్ల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. అక్టోబర్ 21 నుంచి 24వ తేదీ వరకు తుళ్లూరు, తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాలకు సంబంధించి సుమారు వెయ్యి దరఖాస్తులు, 1,700 బాండ్లను అధికారులు పరిశీలించారు.ఈ నెల 26, 27 తేదీల్లో కూడా ఆయా మండలాలకు చెందిన బాండ్ల పరిశీలన కొనసాగనుంది. అక్టోబర్ 28 నుంచి 31వ తేదీ వరకు తాడేపల్లి, దుగ్గిరాల మండలాలకు చెందిన అగ్రిగోల్డ్ బాండ్లను పరిశీలించనున్నారు.కావున, ఆయా మండలాలకు చెందిన అగ్రిగోల్డ్ బాండ్‌దారులు గుంటూరు మెడికల్ కాలేజీ వెనుకవైపు ఉన్న సీఐడీ గుంటూరు ప్రాంతీయ కార్యాలయానికి నిర్ణీత తేదీల్లో హాజరుకావాలని అధికారులు



సూచించారు.బాండ్‌దారులు తమ వెంట అసలు అగ్రిగోల్డ్ బాండ్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో, సంబంధిత పత్రాల జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

# అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప,జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్





**- శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి , పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో–ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు. పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ , పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.

అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని,

అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ..అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**



నాగర్ కర్నూల్ జిల్లాలో సూపర్ ఎల్ నీ నో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ లో జరిగిన మిషన్ భగీరథ నీటిపారుదల భూగర్భ జలాల శాఖల అధికారులతో తాగునీటి సరఫర పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగ్రాపూర్ ఎల్లూరు రిజర్వాయర్లను పూర్తి సామర్థ్యంతో ఉంచాలని ఎల్లూరు నుంచి కే ఎల్ ఐ పంపుల ద్వారా తాగునీటి సరఫరాకు ముందస్తు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయానికి నీరు అందుబాటులో ఉందని రైతులకు ఆమె ఇవ్వద్దని ప్రస్తుతం త్రాగునీటికే నీరు ఉందని తెలియజేయాలి అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్లను లీకేజీలను అరికట్టాలని మీరు వృధా కాకుండా చూడాలని అన్నారు. శ్రీశైలంలో ప్రస్తుతం 57 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అందులో డెడ్ స్టోరేజీ 30 టిఎంసిలేనని తెలిపారు. భూగర్భ జలాల అడుగంటుతున్నందున ఇది నేను పొదుపుగా వాడేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోర్గావ్ గ్రామంలో సిందే సుభాష్ కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ పరామర్శించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో తాము తోడుగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భైంసా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హెచ్. పుండ్లిక్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, తానూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పవార్ సాయినాథ్, వడగావ్ సర్పంచ్ కదా గోవిందరావు పటేల్, ఉమ్రికే సర్పంచ్ మారుతి పటేల్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపూరి మాజీ ఎమ్మెల్యే మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి దుబాయ్ అబుదాబిలో ఘన సత్కారం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**



గల్ఫ్ దేశాలైన దుబాయ్ అబుదాబిలోని హుద్దెరియత్ డోమ్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన తెలుగు దసరా సంబరాలు & డాక్టర్స్ అవార్డులు 2026 వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వం మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల ఈశ్వర్ ని దుబాయ్‌లో ఉపాధి నిమిత్తం స్థిరపడిన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీ రాములపల్లె గ్రామవాసులు మరియు ధర్మపురి నియోజకవర్గ మాజీ మంత్రి అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు కొప్పుల ఈశ్వర్ కి శాలువా కప్పి తమ ఆప్యాయతను చాటుకున్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ మాతృభూమిని, తమ నాయకుడిని గుర్తుంచుకుని ఈ వేడుకల్లో పాల్గొని ఆదరించడం పట్ల కొప్పుల ఈశ్వర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పలువురు ప్రవాస తెలంగాణ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.150 కోట్లతో మూడు మండలాల్లో శాశ్వత కరువు నివారణ చర్యలు

## ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి

**-స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రాజెక్టు అమలు**
**-ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలి**
**-మహిళలు, యువత, కులవృత్తులు.. ప్రతి వర్గం అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

కరువు పరిస్థితులు ఎప్పుడు తలెత్తినా ప్రజలు, రైతులు తట్టుకునేలా రాష్ట్రంలోని మూడు మండలాల్లో 150 కోట్ల రూపాయిలతో శాశ్వత నివారణ చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, రైతు కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చారిత్రకంగా కరువు ప్రభావానికి గురవుతున్న ప్రాంతాలు, వర్షాధార వ్యవసాయం అధికంగా ఉన్న జిల్లాలు, సామాజిక––ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలు, రైతు కుటుంబాల జీవనోపాధి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రాంతాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జాతీయ విపత్తుల నిర్వహణ నిధి ( ఎన్‌డిఎఫ్) సహకారంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ, విపత్తు నిర్వహణ శాఖల అధికారులతో మంత్రి గారు సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో కరువు–నిరోధక వ్యవసాయ విధానం అమలు, కరువు పీడిత ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార మార్గాల అన్వేషణ, ప్రతిపాదిత ప్రాజెక్టు కార్యాచరణ, నిధుల సమర్థ వినియోగం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ , నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల, నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈమొత్తం ప్రాజెక్ట్‌కు ప్రకృతి విపత్తుల శాఖ పర్యవేక్షణలో వ్యవసాయ శాఖ నోడల్ ఏజన్సీగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని గ్రామ మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం తోపాటు, వర్షాభావ పరిస్థితుల్లో ప్రజలకు ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు చర్యలు చేపడతారని తెలిపారు. కరువు నివారణ ప్రాజెక్టు అమలులో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసుకోవాలని, ఎంపిక చేసిన మండలాల్లోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు, స్థానిక అవసరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి లక్ష్యాన్ని చేరేలా, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు క్షేత్రస్థాయిలో నెరవేరుతాయని తెలిపారు. మహిళలు, యువత, రైతులు, కులవృత్తులపై ఆధారపడిన కుటుంబాలు సహా సమాజంలోని అన్ని వర్గాల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. కరువు ప్రభావం ఒక్క వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా గ్రామీణ ఉపాధి, కుటుంబ ఆదాయాలు, సంప్రదాయ వృత్తులపై కూడా పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా, స్థానిక పరిస్థితులకు తగిన శాశ్వత పరిష్కారాలతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని మంత్రి స్పష్టం చేశారు. నిధుల వినియోగం, పనుల ఎంపిక, అమలు విధానం, క్షేత్రస్థాయి ఫలితాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. కేవలం నిధుల ఖర్చు, పనుల పూర్తితోనే ప్రాజెక్టు విజయాన్ని అంచనా వేయకుండా, ప్రజలకు ఎంత మేరకు ప్రయోజనం చేకూరింది, కరువు సమస్యను పరిష్కరించడంలో ఎంత పురోగతి సాధించామన్నది ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, వ్యవసాయ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎన్. గోపి తదితర అధికారులు పాల్గొన్నారు

# మార్పు మన నుంచే ప్రారంభం కావాలి.. నీరు, విద్యుత్ పొదుపులో జలమండలి ఆదర్శంగా నిలవాలి

## అన్ని కార్యాలయాల్లో 20 శాతం పొదుపు లక్ష్యం.. ఏసీల వినియోగంపై ప్రత్యేక ఆంక్షలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

నీరు, విద్యుత్ పొదుపులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన మార్పు ముందుగా మన నుంచే ప్రారంభం కావాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు నీటి పొదుపుపై అవగాహన కల్పించే ముందు జలమండలి అధికారులు, ఉద్యోగులు స్వయంగా ఆచరించి చూపాలని స్పష్టం చేశారు. ఈ మేరకు జలమండలి పరిధిలోని అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ వినియోగాన్ని కనీసం 20 శాతం తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రానున్న ఎల్–నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎండీ పేర్కొన్నారు. నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాలంటే ప్రభుత్వ కార్యాలయాల నుంచే ఆదర్శప్రాయమైన చర్యలు ప్రారంభం కావాలన్నారు. ప్రతి కార్యాలయంలో నీరు, విద్యుత్ వినియోగాన్ని సమీక్షిస్తూ, వృథాను అరికట్టేందుకు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.







**ఏసీల వినియోగంపై ప్రత్యేక నియంత్రణ**

కార్యాలయాల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎయిర్ కండిషనర్ల వినియోగంపై ప్రత్యేక నియంత్రణలు విధించారు. అన్ని కార్యాలయాల్లో ఏసీల ఉష్ణోగ్రతను తప్పనిసరిగా 25 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశారు. అత్యవసర నిర్వహణ అవసరాల కోసం సంబంధిత ఉన్నతాధికారుల ప్రత్యేక అనుమతి ఉన్న సందర్భాల్లో మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు.

ఏసీల నుంచి వెలువడే నీటిని వృథాగా వదిలేయకుండా సేకరించి, మొక్కలకు నీరు పోయడం, కార్యాలయాల శుభ్రత తదితర తాగునీరు అవసరం లేని పనులకు వినియోగించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా అదనపు నీటి వినియోగాన్ని తగ్గించవచ్చన్నారు.

**నీటి లీకేజీలకు తక్షణమే అడ్డుకట్ట**

కార్యాలయ భవనాలు, మరుగుదొడ్లు, పైప్‌లైన్లు, నల్లాలు, నీటి నిల్వ ట్యాంకులు తదితర ప్రాంతాల్లో నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎండీ ఆదేశించారు. చిన్నపాటి లీకేజీలను సైతం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నీరు వృథా కాకుండా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

**అనవసర విద్యుత్ వినియోగానికి చెక్**

కార్యాలయాల్లో అవసరం లేని సమయాల్లో లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కార్యాలయ పని వేళలు ముగిసిన తర్వాత అనవసరంగా విద్యుత్ వినియోగం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పొదుపును కేవలం అధికారుల బాధ్యతగా కాకుండా ప్రతి ఉద్యోగి వ్యక్తిగత బాధ్యతగా భావించాలని సూచించారు.

**20 శాతం పొదుపు లక్ష్యంపై నిరంతర పర్యవేక్షణ**

ప్రతి కార్యాలయంలో నీరు, విద్యుత్ వినియోగానికి సంబంధించిన వివరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఎండీ ఆదేశించారు. గతంలో నమోదైన వినియోగంతో ప్రస్తుత వినియోగాన్ని పోల్చి, కనీసం 20 శాతం పొదుపు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాల సాధన, నిబంధనల అమలుకు సంబంధిత కార్యాలయ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

నీరు, విద్యుత్ వృథా విషయంలో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. పొదుపు చర్యల అమలులో ఎలాంటి అలసత్వానికి తావులేదని, ప్రతి విభాగం నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పొదుపులో ఉత్తమ పనితీరుకు ప్రశంసాపత్రాలు**

నీరు, విద్యుత్ పొదుపు చర్యలను సమర్థంగా అమలు చేస్తూ నిర్దేశించిన 20 శాతం లక్ష్యాన్ని సాధించిన కార్యాలయాలను గుర్తించి ప్రోత్సహిస్తామని అశోక్ రెడ్డి తెలిపారు. ప్రతి నెలా నీరు, విద్యుత్ సంరక్షణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ప్రశంసాపత్రాలు అందజేస్తామని వెల్లడించారు. పొదుపు చర్యల అమలులో ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించి, ప్రతి జలమండలి కార్యాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని సూచించారు.

**ఆచరణలోనే నిజమైన మార్పు**

నీటి పొదుపు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా ప్రతి కార్యాలయంలో ఆచరణలో కనిపించాలని ఎండీ పేర్కొన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి చిన్నచిన్న పొదుపు చర్యలను నిత్య జీవితంలో భాగంగా మార్చుకుంటే గణనీయమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి 20 శాతం పొదుపు లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. మనం మారకుండా సమాజాన్ని మార్చలేం.. మనం ఆచరించకుండా ఇతరులకు చెప్పలేం. అందుకే నీరు, విద్యుత్ పొదుపులో మార్పు ముందుగా “మన కార్యాలయాల నుంచే ప్రారంభం కావాలి” అని అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. జల వనరుల పరిరక్షణ, విద్యుత్ పొదుపును ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వనరులను పొదుపుగా వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## జగిత్యాల జిల్లాపోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా పోలీసు అధికారులకు,సిబ్బందికి వ్యాసరచన పోటీలు -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికివ్యాసరచనపోటీలునిర్వహించారు.పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, సామాజిక బాధ్యతను గుర్తుచేయడం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించారు.

మొదటి విభాగంలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) హోదా వరకు ఉన్న సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి కింది అంశాలను కేటాయించారు.

-ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తారు?

-పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర ఏమిటి? సోషల్ మీడియాకు బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా?

రెండో విభాగంలో భాగంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ) మరియు ఆపై హోదాల్లో ఉన్న అధికారులకు కింది అంశాలను కేటాయించారు.

**-పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి?**

**-క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా?**

ఈ వ్యాసరచన పోటీల ద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆలోచనలు, అనుభవాలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచే అవకాశం కల్పించారు.

# దిమ్మదుర్తిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు



**- దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.శనివారం దిమ్మదుర్తి గ్రామంలో కలెక్టర్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో పలు ఇళ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి
## ఫారం--బి సమర్పణ, నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27 వరకు గడువు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. పరిశీలన అనంతరం చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను ప్రకటించి, సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించినట్లు వెల్లడించారు.

జిల్లాలో జెడ్పీటీసీ స్థానాలకు 110 మంది అభ్యర్థుల నుంచి 135 నామినేషన్లు అందగా, పరిశీలనలో 109 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయని, ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైందని తెలిపారు.రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు తమ అధికారిక అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించే ఫారం--బిని ఈ నెల 27వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలలోపు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల నుంచి వైదొలగాలనుకునే అభ్యర్థులు కూడా నిర్ణీత గడువులోపు నామినేషన్ల ఉపసంహరణ పత్రాలను అందజేయాలని స్పష్టం చేశారు.



నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం అక్టోబర్ 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల తర్వాత తుది పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసేఅభ్యర్థులందర రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు.

## మాట ముత్యమవ్వాలి - మదిని తాకాలి. మాటల మాధుర్యం - మనుషుల సౌభాగ్యం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఆరోజు ఉదయం పాఠశాలలో ప్రార్థన సమయంలో వార్తలు చదవడం ఆరవ తరగతి విద్యార్థులకు కేటాయించబడింది. ఆరవ తరగతి నుండి ఒక విద్యార్థిని వార్తలు చదవడానికి వేదిక మీదకు వచ్చింది. తను అలా వేదిక మీదికి వచ్చి మాట్లాడడం ఇదే మొదటి సారి. తను వార్తలు చదవబోయే ముందు ప్రార్థన స్థలంలో తన ముందు నిలబడి ఉన్న సుమారు 600 మంది విద్యార్థులను చూసి ఒక్కసారిగా ఆందోళనకు లోనైంది. వార్తలు చదవడం మొదలుపెట్టింది కానీ ఆమె మాటలు తడబడుతున్నాయి. రెండు వాక్యాలు చదవడం పూర్తవగానే ఇక భయంతో నోట మాట రావడం లేదు. ఆమె కళ్ళలో భయం కనిపిస్తుంది. అంతా నిశ్శబ్దం. తన పరిస్థితిని చూసి విద్యార్థులలో కొందరు ఎగతాళిగా నవ్వడం తను గమనించింది. ఆమె కాళ్ళు వణుకుతున్నాయి. వార్తలు చదవలేక పోతుంది.

ఇది గమనించిన ఒక ఉపాధ్యాయుడు వేదికపై ఉన్న ఆ విద్యార్థిని దగ్గరికి వెళ్లి, ఆమె చేతిలో ఉన్న మైకు తీసుకొని "సుమారు ఇక్కడున్న 600 మంది విద్యార్థులకు రాని ఒక అద్భుతమైన అవకాశం ఈ విద్యార్థినికి వచ్చింది. ఇంత మంది ముందు నిలబడి, వేదిక మీద వార్తలు చదవడానికి ముందుకు వచ్చిన ఈ అమ్మాయి ధైర్యాన్ని మనం ముందుగా అభినందించాలి." అని అనగానే అక్కడున్న విద్యార్థుల చప్పట్లతో పాఠశాల మారుమోగింది.

అది విన్న ఆ అమ్మాయిలో కాస్త భయం తగ్గింది. వెంటనే ఆ ఉపాధ్యాయుడు ఆ విద్యార్థినితో "నువ్వు ధైర్యంగా వార్తలు చదవడం పూర్తి చేసేదాకా నేను నీ ప్రక్కనే నిలబడి ఉంటాను.' అని అంటూ తన భుజం తట్టారు. ఇక ఆ అమ్మాయి ఒక్కో వాక్యం చదువుతూ మొత్తానికి వార్తలు చదవడం పూర్తి చేసింది.

విద్యార్థులందరూ తరగతి గదుల్లోకి వెళ్లిన తర్వాత ఆ ఉపాధ్యాయుడు ఆ అమ్మాయితో "ఎవరేమనుకుంటారో, తప్పుగా చదువుతానేమో అనే భయమే నిన్ను ఓడిస్తుంది. వినే వాళ్ళందరూ మెచ్చుకునే లాగా చదువుతాను అనుకుంటూ చదవడం ప్రారంభిస్తే ఆ ఆలోచనే నిన్ను గెలిపిస్తుంది." అని చెప్పారు. ఉపాధ్యాయుడు చెప్పిన ఆ చివరి మాటలే ఆ విద్యార్థిని మనసులో బలంగా నాటుకుపోయాయి. ఇక అప్పటి




నుండి ఆ అమ్మాయి వేదిక మీద భయపడకుండా ధైర్యంగా మాట్లాడడం ప్రారంభించింది. ఆ విద్యార్థిని మాటల్లో భయాన్ని పోగొట్టి, ధైర్యాన్ని నింపేలా చేసింది ఆ ఉపాధ్యాయుడు చెప్పిన నాలుగు మాటలే కదా.. అందుకే "మాటే మంత్రం" అంటారు.మనుషులకు మాత్రమే ఉన్న అద్భుతమైన కళలు రెండు. వాటిలో ఒకటి ఆలోచన. రెండోది మాట్లాడగలగడం. ఎదుటివారితో సంభాషణలో భాగంగా మనం మాట్లాడే మాటలకు ఎదుటివారిని ప్రభావితం చేయగల శక్తి ఉంది. అందుకే ఆ మాటలను ఏ సందర్భంలో మాట్లాడాలి, ఎలాంటి పదజాలం ఉపయోగించాలి, ఎంతవరకు మాట్లాడాలి అని ఆలోచిస్తే అద్భుతమైన "వక్త" అవుతారు.స్నేహితుడి లేదా బంధువుల పుట్టినరోజున ఆన్లైన్లో వెతికి ఏదో ఒక సందేశం పంపే బదులు, వారితో మీకు నిజ జీవితంలో జరిగిన ఒక సంఘటనను ప్రస్తావిస్తూ "ఫలానా సందర్భంలో నేను ఊహించని విధంగా నాకు సహాయం చేశావు, తోడుగా నిలిచావు, ఆ విషయంలో నీకు కృతజ్ఞుడిని" అని లేదా వారిలో మీరు గమనించిన ఒక మంచి గుణాన్ని గుర్తుచేస్తూ వారికి శుభాకాంక్షలు తెలపండి. మీరు, మీ మాటలు వారికి ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

ఎదుటివారి చేతిరాత, వారి ఆలోచన, నైపుణ్యం, హాస్య చతురత ఇలా ఏదైనా మీకు నచ్చిన లక్షణం వారిలో కనిపిస్తే మనస్ఫూర్తిగా అభినందించండి. ఆ పొగడ్త వారిలో ఆ మంచి లక్షణం మరింతకాలం కొనసాగేలాగా, మరింత మెరుగయ్యేలాగా చేస్తుంది. రేపటి వారి ఎదుగుదల వెనక కారణం మీ మాటలే కదా. ఓటమిలో నైరాశ్యంతో ఉన్న వ్యక్తి తారసపడితే "ఆ ఓటమితోనే జీవితం పూర్తయిపోలేదు. నువ్వు గెలిచే రోజు ముందుంది. జరిగిన దాంట్లో నీ పొరపాటు ఎక్కడుందో ఒక్కసారి గమనించుకో. దాన్ని సరి చేసుకుంటే తప్పకుండా గెలుస్తావు." అని భుజం తట్టి ఓదార్పునిస్తే రేపటి వారి గెలుపుకు నువ్వు చెప్పిన ఆ నాలుగు మాటలే కారణమవుతాయి కదా.

ఏం చేయాలో తోచని సందిగ్ధంలో ఉన్న వ్యక్తికి, ఆ విషయానికి సంబంధించిన పాజిటివ్ లు, నెగిటివ్ లు అన్నీ అర్థమయ్యేలా చెప్పి, నిర్ణయం మాత్రం తనకే వదిలివేయాలి. ఒక సరైన దారిని ఎంచుకునేలా చేసే ఆ నాలుగు మాటలు ఎంతో స్పష్టతనిస్తాయి కదా.

ఎదుటి వ్యక్తితో వాగ్వాదం జరిగే సందర్భం వచ్చినప్పుడు, ఆ సందర్భం గెలవడానికి ఏదైనా మాట్లాడేలా తొందరపడకు. పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకోకుండా మాట్లాడకు. అక్కడ నీ మాటలతో ఎదుటి వ్యక్తిని మాట్లాడలేకుండా చేసి సందర్భం గెలవగలుగుతావేమో కానీ ఎదుటి వ్యక్తి మనసుని మాత్రం ఎప్పటికీ గెలవలేవు.

మన మాటలతోనే కొత్త బంధాన్ని ఏర్పరచుకోవచ్చు, ఉన్న బంధాన్ని తెంచుకోనూవచ్చు. అందుకే మాట్లాడే ముందు కాస్త సహనంతో, ఆలోచించి మాట్లాడు. ఆ సందర్భం వ్యక్తుల తీవ్రమైన భావోద్వేగంతో నిండింది అయితే అక్కడ మాట్లాడకపోవడమే మంచిది. ఒక్కోసారి మాటల కన్నా మౌనమే నిన్ను గెలిపిస్తుంది. ఒక్కోసారి ఆవేశంలో ఎవరినైనా, ఏ మాటైనా అనే పరిస్థితి వచ్చి, వారి మనసు నొచ్చుకునే మాటలు మాట్లాడితే మనస్ఫూర్తిగా క్షమాపణ కోరండి. ఎందుకంటే వారికి ఆ మాటల తాలూకు గాయం మానినా కూడా, నొప్పి జీవితాంతం మిగిలిపోతుంది. దెబ్బ వేసే హక్కు ఉన్నప్పుడు వెన్న రాసే బాధ్యత కూడా తీసుకోవాలి.

చివరిగా ఒక్కమాట:
బాధలో ఓదార్పునిచ్చే ఓ మాట
నిరాశలో ధైర్యం నింపేలా ఓ మాట
పొందిన సాయానికి కృతజ్ఞత తెలిపే ఓ మాట
మనం గుర్తొస్తే ఎదుటి వారి ముఖంపై చిరునవ్వు కలిగేలా ఓ మాట
ఇవే కదా నేస్తం మాటలంటే..
హృదయాన్ని హత్తుకునే భాషంటే...

M. Jaya Krishna Reddy
M.S.(Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

## "పోయినది ఏది తిరిగి రాదు"
## " విలువ కరిగిపోయిన తరువాత కాలం విలువ

ట్రైనెట్ న్యూస్ శశి మోహన కాంతి కిరణం....

తరిగిపోయిన తరువాత డబ్బు విలువ
తెగిపోయిన తరువాత బంధం విలువ
పోగొట్టుకున్న తరువాత ఆరోగ్యం విలువ.... ఏది తిరిగి రాదు."

ఎంత అద్భుతమైన సూక్తి. మనిషై పుట్టిన ప్రతి ఒక్కరూ తెలుసుకొని, అర్థం చేసుకొని ,ఆచరించవలసిన సూక్తి ఇది. కాలం గాని, డబ్బు గాని, బంధం కానీ, ఆరోగ్యం కానీ ఒక్కసారి పోతే ఏది తిరిగి రాదు. ఇవన్నీ మన చేతిలో ఉన్నప్పుడు వాటి విలువ మనం గుర్తించం, మనకు తెలియదు. మనిషి జీవితకాలం చాలా పరిమితమైంది. ఈ సృష్టిలో మనం ఏదైనా సరే తిరిగి సంపాదించుకోవచ్చు ఒకవేళ పోగొట్టుకున్న కానీ కొన్ని విషయాలు మాత్రం ఒక్కసారి చేయి జారిపోతే ప్రపంచమంత వెతికిన దొరకవు అందుకే పెద్దలు" గడిచిన కాలం వెనుకకు రాదు "అని చెప్పారు. ఎందుకంటే కాలం అన్నది నిరంతర ప్రవాహం లాంటిది. అది ఎవరి కోసం ఆగదు .ఆ ప్రభావం వెనక్కి ప్రయాణించదు. మనం వృధా చేసే ప్రతి నిమిషం మన జీవితం నుండి శాశ్వతంగా మాయమైపోయినట్లే.

చదువుకునే రోజుల్లో యువతకు ఈ కాలం విలువ తెలియక వినోదాలకు ,వ్యసనాలకు బలి పెడతారు. ఉన్న కాలమంతా సరదాగా కాలక్షేపం చేస్తారు. చదువుకి ప్రాధాన్యత ఇవ్వరు. తీరా చదువులో ఫెయిల్ అయిన తరువాతనో, మంచి అవకాశాలు చేయి జారిపోయినప్పుడో ..అప్పుడు అనిపిస్తుంది అయ్యో ఆ రోజుల్లో కష్టపడి ఉంటే బాగుండేది అని .కానీ నేను అన్నట్లు కరిగిపోయిన ఆ బంగారు కాలం మళ్ళీ వస్తుందా??

అందుకే మనం తెలుసుకోవలసిన విషయం ఏంటంటే.. కాలానికి మనం ఇచ్చే విలువ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.




ఇక డబ్బు విషయానికి వస్తే... మనిషి బ్రతకడానికి డబ్బు చాలా అవసరం .కానీ చాలామంది డబ్బు చేతిలో ఉన్నప్పుడు దానిని నీళ్ళలాగా ఖర్చు చేస్తారు. రేపటి పరిస్థితి ఏంటి అని ఆలోచించరు. చేతులో డబ్బు గలగలలాడుతూ ఉంటే విలాసాలకు ,అనవసరమైన వాటికి ఖర్చు పెడతారు. ఎప్పుడైతే ఆపద వస్తుందో లేదా ఉద్యోగమో, వ్యాపారమో దెబ్బతింటుందో అప్పుడు రూపాయి విలువ అర్థమవుతుంది .చేతిలో పైసలు లేనప్పుడు సమాజం చూసే చూపులో చాలా మార్పు వస్తుంది. ఉన్నప్పుడు దాచుకోని డబ్బు అవసరమైనప్పుడు తిరిగి రాదు సరి కదా అప్పుల ఊపులోకి నెట్టేస్తుంది.

కనుక కాలం కరిగిపోక ముందే డబ్బుకు తరిగిపోతుంటే వాటిని జాగ్రత్తగా ఉపయోగించటం వివేకవంతుని లక్షణం అలాగే కాలం విలువ తెలుసుకొని బ్రతకాలి.

ఇక బంధాల మాటకొస్తే ...మనిషి సంఘజీవి. సమాజంలో బంధుత్వాలు ,స్నేహాలు మనిషికి మానసిక శక్తిని ఇస్తాయి. కానీ నేడు ఆధునిక కాలంలో మనుషులు అహంకారంతో బంధాలను అనుబంధాలను తెంచి వేసుకుంటున్నారు. చిన్ని చిన్ని తగాదాలు, ఈగోలు, కోపంలో నాలుక జారటాలు వంటి వాటి వల్ల బంధాలు దూరమైపోతున్నాయి ఒకసారి బంధం తెగిన తర్వాత మళ్లీ ఎంత బ్రతిమిలాడిన ఆ పాత స్నేహం లేదా పాత ప్రేమ తిరిగి రాదు. పగిలిన అద్దాన్ని అతికించలేము అలాగే విరిగిపోయిన మనసులను మళ్ళీ కలపలేము. దూరం అయిపోయిన తర్వాత వారి జ్ఞాపకాలలో మిగలడం తప్ప మరి ఏమి జరగదు.

ఆరోగ్య విషయానికొస్తే కోట్లు సంపాదించిన అనుభవించడానికి ఆరోగ్యం లేకుంటే ఆ సంపద అంతా బూడిదలు పోసిన పన్నీరు లాంటిదే. ఈ కాలంలో డబ్బు సంపాదన ధ్యాసలో పడి వేళకు తినకపోవడం, నిద్రపోకపోవడం మానసిక ఒత్తిడికి గురికావడం వలన చిన్న వయసులోనే రోగాల బారిన పడుతున్నారు. శరీరం సహకరించినంతకాలం నిర్లక్ష్యం చేస్తున్నారు ఒకసారి ఏదైనా జబ్బు వస్తే లేదా ఏదైనా దీర్ఘకాలిక వ్యాధి వస్తే తర్వాత ఎంత బాధపడినా ప్రయోజనం లేదు. "అన్ని పడకలలోనూ ఖరీదైన పడక (అంటే బెడ్) అంటే హాస్పిటల్ బెడ్" అని మహాత్ములు చెప్పారు. కొన్ని రోగాలు వస్తే మనుషులు కూడా దూరంగా ఉంటారు. కనుక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం.

చివరగా చెప్పేది ఏమిటంటే....

మనుషులు మనతో ఉన్నప్పుడు గౌరవించడం, ప్రేమించడం నేర్చుకోవాలి. అలాగే మన శరీరాన్ని మనం ప్రాణప్రదంగా చూసుకోవాలి. బంధాలు తెగకముందే అహాన్ని వీడాలి, ఆరోగ్యం పాడవకముందే జాగ్రత్తలు పడాలి. ఎందుకంటే ఇవి ఒకసారి పోతే మళ్ళీ తిరిగిరావు.

శుభోదయం... శశి బాల

## ఏలేశ్వరం పురపాలక ఎన్నికలు: 12వ వార్డులో వైసీపీ ఇంటింటా ప్రచారం జోరు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

ఏలేశ్వరం పురపాలక సంఘం ఎన్నికల ప్రచారం వేడెక్కింది. పట్టణంలోని 12వ వార్డు అప్పన్నపాలెంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారాన్ని ముమ్మరం చేశారు.వైసీపీ తరపున చైర్ పర్సన్ అభ్యర్థి బదిరెడ్డి ఆశాలత గోవిందు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 12వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి, వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.గత వైసీపీ ప్రభుత్వంలోనే ఏలేశ్వరం



పట్టణంతో పాటు అప్పన్నపాలెంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. రాబోయే పురపాలక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపిస్తే,



మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, తమ పార్టీ అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ

# పోక్సో కేసులో నేరస్థుడికి పదేళ్ల జైలు

**- బాలికపై లైంగిక దాడి కేసులో సంచలన తీర్పు**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:



భైంసా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు పఠాన్ షారుక్ కు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.3,000 జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెలువరించిందని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.

2022లో భైంసా పట్టణంలో బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి వాంగ్మూలం, వైద్య నివేదికలు, సాంకేతిక ఆధారాలతో నిందితుడిపై బలమైన ఆధారాలు సేకరించి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువైనట్లు నిర్ధారించిన న్యాయస్థానం నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధించింది.

ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో నేరం రుజువయ్యేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి ఎం. ప్రవీణ్ కుమార్, అదేవిధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. సుధర్శన్ రెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కె. మోహన్, మరియు లైసన్ ఆఫీసర్ ప్రభాకర్ లను జిల్లా అదనపు ఎస్పీ కె. ఉపేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించినట్లు పేర్కొన్నారు.

పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు, వేగవంతమైన విచారణ ద్వారా బాధితులకు న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. బాలికల రక్షణ, మహిళల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని స్పష్టం చేశారు.

నిర్మల్ జిల్లా పోలీసులు ఇలాంటి కేసుల్లో బాధితులకు అండగా ఉంటూ, నిందితులను శిక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

# గడువుకు ముందే 11 కోట్ల ఫార్మర్ ఐడీలు

**డిజిటల్ వ్యవసాయంలో కీలక మైలురాయి: శివరాజ్‌సింగ్ చౌహాన్ రుణాలు, పంటల బీమా, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వేగంగా అందించడమే లక్ష్యం**

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

దేశంలో 11 కోట్ల మంది రైతులకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు సంఖ్యలు 'ఫార్మర్ ఐడీ'లను రూపొందించే లక్ష్యాన్ని నిర్దేశిత గడువుకు ఐదు నెలల ముందుగానే సాధించినట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వెల్లడించారు. అక్టోబర్ 23 రాత్రి నాటికి ఈ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. రైతుల సంక్షేమం, పారదర్శక సేవల విస్తరణ దిశగా ఇది కీలక ముందడుగని పేర్కొన్నారు.డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కింద చేపట్టిన ఈ కార్యక్రమానికి 2027 మార్చి 31 గడువుగా నిర్ణయించగా,కేంద్ర వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో ముందుగానే లక్ష్యాన్నిచేరుకున్నట్లుమంత్రివివరించారు.

సుసంపన్నమైన వ్యవసాయ రంగంతో వికసిత భారత్‌ను నిర్మించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్య సాధనకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

ఫార్మర్ ఐడీ ద్వారా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, పంటల బీమా, విపత్తు సహాయాన్ని రైతులు సులభంగా, సకాలంలో పొందేందుకు వీలవుతుందని చౌహాన్ తెలిపారు. వేర్వేరు పథకాల కోసం ఒకే పత్రాలను పదేపదే సమర్పించడం, ధ్రువీకరణ కోసం కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందన్నారు. తద్వారా రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని చెప్పారు.

బ్యాంకు రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట నష్టపరిహారం అంచనా, చెల్లింపుల్లో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో అర్హులైన రైతులకు సహాయం వేగంగా అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోళ్లలో మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి, రైతులకు రావాల్సిన మొత్తాన్ని పూర్తిగా అందించడమే లక్ష్యమని వివరించారు.

2024 సెప్టెంబర్ 2న కేంద్ర మంత్రివర్గ ఆమోదం అనంతరం ప్రారంభమైన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ క్షేత్రస్థాయిలో ఫలితాలను ఇస్తోందని మంత్రి తెలిపారు. ఫార్మర్ ఐడీ ఆధారిత సేవల ద్వారా ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆరు కోట్ల మందికిపైగా రైతులు వివిధ పథకాల కింద ప్రత్యక్ష ప్రయోజనాలు పొందినట్లు వెల్లడించారు.

ధ్రువీకరించిన రైతుల సమాచారాన్ని వ్యవసాయ సేవలతో అనుసంధానించడం వల్ల నకిలీ నమోదులు, ఒకే వివరాలను మళ్లీ మళ్లీ ధ్రువీకరించాల్సిన పరిస్థితిని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, విధానాల రూపకల్పన, పథకాల అమలు పర్యవేక్షణ కూడా మెరుగుపడుతుందన్నారు.

ఈ విజయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషికి నిదర్శనంగా చౌహాన్ అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగం, జిల్లా బృందాలు, గ్రామస్థాయిలో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. వర్తించే నిబంధనలకు అనుగుణంగా కౌలు రైతులు, వాస్తవ సాగుదారులను కూడా డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఫార్మర్ ఐడీ కేవలం డిజిటల్ గుర్తింపు మాత్రమే కాకుండా, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన రైతు కేంద్రిత పాలనకు పునాది అని మంత్రి పేర్కొన్నారు. రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, తమకు అర్హత ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర రైతాంగాన్ని కాపాడండి!!రాష్ట్రము లో వున్నా మద్యం బెల్టు షాపులను మూసేంఇంచండి!! సీఎం రేవంత్ రెడ్డికి మొరపెట్టుకున్న....

**-మాజీమంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:



రాష్ట్రంలో ఎల్నినో ప్రత్యేక కరువు పరిస్థితులలో బెల్ట్ షాపుల ద్వారా అనధికార మద్యం విక్రయ కేంద్రాలను అరికట్టిశీపచేయుట కొరకై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డికి పంపిన వినతిపత్రంలో కోరారు

రాష్ట్రంలో ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతా రైతాంగం రైతు కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో ఇంకొక వైపు గ్రామీణ ప్రాంతం ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా అనధికారికంగా మద్యం బెల్ట్ షాప్ లు వేల సంఖ్యలో వున్నాయి

జగిత్యాల జిల్లాలోని 1000కి పైగా బెల్ట్ షాపులు నిర్వహించబడుతున్నాయి ఇలా ఉండటంవల్ల సామాన్య ప్రజానీకం మద్యానికి అలవాటుగా బానిసలుగా మారుతుండటంతో ఆర్థికంగా అప్పుల ఊబిలోకి నేట్టి వేయా డంతో పాటు ఆరోగ్యరిత్య కూడా శారీరకంగా అన రోగ్యాలకు గురికావడంతో పాటు ప్రమాదాలకు కూడాజరుగుతున్నాయి మధ్య సేవించడం వల్ల ప్రజలు నష్ట పోతున్నారు ఇటువంటి పరిస్థితులలో వైద్య సేవలా నిమిత్తం కూడా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి అప్పుల ఊబిలోకి రాష్ట్రంలో ప్రజలు నెట్టబడడం మనం గమనిస్తున్నాం రాష్ట్రంలో 2023 -24 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాడు ఉన్నటువంటి ఎక్సైజ్ ఆప్కారి ఆదాయం దాదాపు 30 వేల కోట్లు ఉండగా ఈ మూడు సంవత్సరాల కాలంలో 45 వేల కోట్ల పైకి చేరుకోవటం సమాజం మద్యానికి ఏ విధంగా బానిసలుగా మారుతుండని గమనించగలరు ప్రధానంగా మద్యం విక్రయాలను గమనిస్తే అధికారిక మధ్య విక్రయ దుకాణాలకు నిర్నిత వేళలు అమలు చేయగలిగితే అనధికారిక మద్యం కేంద్రాలు బెల్ట్ షాపులు ఏ విధమైన ఆంక్షలు లేకుండా ఆన్లైన్ కేంద్రాలుగా డోర్ డెలివరీ కూడా నిర్వహింపబడుతున్నప్పటికీ పార్టీ అదుపు చేయగలిగిన చేయవలసిన ఎక్సైజ్ ఆప్కారి శాఖ గాని పోలీస్ డిపార్ట్మెంట్ గాని ఏ విధమైన అదుపు లేకుండా ఇంకొక విధంగా ప్రోత్సహించినందుకు భావించే తప్పదు రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఎలినినో కరువు ప్రత్యేక పరిస్థితులలో ప్రజానీకం ఒకవైపు సాగునీరు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు నిత్యవసర వస్తువులు బియ్యము పప్పు దినుసులు నూనె ఇతర సరుకులు అన్నీ కూడా ధరలు రెట్టింపు అవడంతో సామాన్య కుటుంబాలు అప్పుల ఊబిలోకి నెట్టబడడంతో పాటు ఆర్థికంగా చితికి పోవడానికి తోడు పద్యం వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కూడా దిగజారిపోయే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పక తప్పదు ప్రభుత్వం రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేకమైన కరువు పరిస్థితులలో మద్యం విక్రయాలు ఆదాయంగా పరిగణించకుండా ప్రజారోగ్యం మరియు ఆర్థిక వ్యవస్థను కాపాడుటలో భాగంగా అనధికార బెల్ట్ షాపులను ద్వారా విక్రయించబడే అవకాశం అసలు మద్యం అమ్మకాలను పూర్తి అరికట్టాబడే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి ఎక్సైస్ మరియు పోలీస్ డిపార్ట్మెంటును బాధ్యులుగా చేసే విధంగా తగు చర్య పెట్టగలరనికోరారు

# లక్నోలో 26 నుంచి 'శ్రమ్ సంవాద్'

## కార్మిక కోడ్‌లు, సంక్షేమం, సామాజిక భద్రతపై రెండురోజుల అవగాహన కార్యక్రమం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

కార్మిక కోడ్‌లు, కార్మిక సంక్షేమం, సామాజిక భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రస్థాయి 'శ్రమ్ సంవాద్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది. అక్టోబర్ 26, 27 తేదీల్లో లక్నోలో జరిగే ఈ రెండురోజుల కార్యక్రమంలో కార్మిక సంస్కరణలు, చట్టపరమైన నిబంధనల అమలు, సంక్షేమ పథకాలపై చర్చించనున్నారు.

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 28న ప్రారంభమైన 'శ్రమ్ సంవాద్' 90 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 316 జిల్లాల్లో, ముఖ్యంగా పారిశ్రామిక సమూహాలు ఉన్న ప్రాంతాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. నూతన కార్మిక కోడ్‌ల నిబంధనలు, వర్తింపు, పాటించాల్సిన విధానాలపై యాజమాన్యాలు, ఇతర భాగస్వాములకు స్పష్టత కల్పించడం దీని ప్రధాన లక్ష్యం.

తొలిరోజు 'కార్మిక సంస్కరణలు' అంశంపై చర్చలు జరగనున్నాయి. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కార్యదర్శి ప్రధానోపన్యాసం చేయనున్నారు. అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, అసంఘటిత రంగం, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సామాజిక భద్రత, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.

మధ్యాహ్నం జరిగే కీలక సమావేశంలో ఉత్తరప్రదేశ్ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి ప్రసంగించనున్నారు. అనంతరం ఉద్యోగుల రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ), ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ప్రతినిధులు ఆయా సేవలను వివరించనున్నారు. ఈ-శ్రమ్, శ్రమ్ సువిధ పోర్టల్, సమాధాన్, లేబర్ స్టాక్ వంటి సాంకేతిక వేదికలను కార్మిక సంక్షేమానికి వినియోగించడం, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ విధానాలు, అమలు వ్యూహాలపైనా చర్చించనున్నారు.

రెండోరోజు 'కార్మిక కోడ్‌ల అమలు--భవిష్యత్ కార్యాచరణ'పై కేంద్ర మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల అధ్యక్షతన సాంకేతిక సమావేశాలు జరగనున్నాయి. వేతనాల కోడ్--2019, పారిశ్రామిక సంబంధాల కోడ్--2020, సామాజిక భద్రత కోడ్--2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్--2020 కింద పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలను వివరించనున్నారు.

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన, ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ యోజనపై ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. బాలకార్మిక వ్యవస్థ నివారణ, పిల్లలను పనుల నుంచి విముక్తి చేయడం, పునరావాసం, జిల్లాస్థాయి పర్యవేక్షణతో పాటు బాలకార్మిక, వెట్టిచాకిరి నిర్మూలన వ్యూహాలపై చర్చించనున్నారు.

రెండురోజుల సమావేశాల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అధికారులు పాల్గొననున్నారు. పరిశ్రమల ప్రతినిధులు, ఇతర భాగస్వాములు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, నిబంధనల అమలు, ఆచరణాత్మక సందేహాలను చర్చించేందుకు ప్రత్యేక బహిరంగ చర్చా సమావేశాలు నిర్వహించనున్నారు.లక్నోలో 26 నుంచి 'శ్రమ్ సంవాద్'

కార్మిక కోడ్‌లు, సంక్షేమం, సామాజిక భద్రతపై రెండురోజుల అవగాహన కార్యక్రమం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24: కార్మిక కోడ్‌లు, కార్మిక సంక్షేమం, సామాజిక భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రస్థాయి 'శ్రమ్ సంవాద్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది. అక్టోబర్ 26, 27 తేదీల్లో లక్నోలో జరిగే ఈ రెండురోజుల కార్యక్రమంలో కార్మిక సంస్కరణలు, చట్టపరమైన నిబంధనల అమలు, సంక్షేమ పథకాలపై చర్చించనున్నారు.

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 28న ప్రారంభమైన 'శ్రమ్ సంవాద్' 90 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 316 జిల్లాల్లో, ముఖ్యంగా పారిశ్రామిక సమూహాలు ఉన్న ప్రాంతాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. నూతన కార్మిక కోడ్‌ల నిబంధనలు, వర్తింపు, పాటించాల్సిన విధానాలపై యాజమాన్యాలు, ఇతర భాగస్వాములకు స్పష్టత కల్పించడం దీని ప్రధాన లక్ష్యం.

తొలిరోజు 'కార్మిక సంస్కరణలు' అంశంపై చర్చలు జరగనున్నాయి. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కార్యదర్శి ప్రధానోపన్యాసం చేయనున్నారు. అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, అసంఘటిత రంగం, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సామాజిక భద్రత, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.

మధ్యాహ్నం జరిగే కీలక సమావేశంలో ఉత్తరప్రదేశ్ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి ప్రసంగించనున్నారు. అనంతరం ఉద్యోగుల రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ), ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ప్రతినిధులు ఆయా సేవలను వివరించనున్నారు. ఈ-శ్రమ్, శ్రమ్ సువిధ పోర్టల్, సమాధాన్, లేబర్ స్టాక్ వంటి సాంకేతిక వేదికలను కార్మిక సంక్షేమానికి వినియోగించడం, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ విధానాలు, అమలు వ్యూహాలపైనా చర్చించనున్నారు.

రెండోరోజు 'కార్మిక కోడ్‌ల అమలు--భవిష్యత్ కార్యాచరణ'పై కేంద్ర మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల అధ్యక్షతన సాంకేతిక సమావేశాలు జరగనున్నాయి. వేతనాల కోడ్--2019, పారిశ్రామిక సంబంధాల కోడ్--2020, సామాజిక భద్రత కోడ్--2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్--2020 కింద పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలను వివరించనున్నారు.

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన, ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ యోజనపై ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. బాలకార్మిక వ్యవస్థ నివారణ, పిల్లలను పనుల నుంచి విముక్తి చేయడం, పునరావాసం, జిల్లాస్థాయి పర్యవేక్షణతో పాటు బాలకార్మిక, వెట్టిచాకిరి నిర్మూలన వ్యూహాలపై చర్చించనున్నారు.

రెండురోజుల సమావేశాల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అధికారులు పాల్గొననున్నారు. పరిశ్రమల ప్రతినిధులు, ఇతర భాగస్వాములు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, నిబంధనల అమలు, ఆచరణాత్మక సందేహాలను చర్చించేందుకు ప్రత్యేక బహిరంగ చర్చా సమావేశాలు నిర్వహించనున్నారు.

# వేలేరులో సర్వ శ్రీహరి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ నుండి జనసేన పార్టీలోకి లోకి భారీ చేరికలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:



ఆంధ్రప్రదేశ్లో రానున్న స్థానికులు నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలో భారీ చేరికలు సాగుతున్నాయి డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు గ్రామాల అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమాన్ని చేస్తున్న కృషి ఆకర్షితులై తాము జనసేనలకు చేరుతున్నట్లు పలువురు నేతలు ప్రకటించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీ భారీ విజయం సాధిస్తుందని అలాగే కుటమి ధర్మాన్ని పాటిస్తూనే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి జనసేన నాయకత్వం చేరికలకు తలుపులు తెరిచింది ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కన్వీనర్ ముద్దుల రాఘవ పాల్గొనడం జరిగింది

# వైభవంగా కళ్యాణ వెంకటరమణ స్వామి పూజలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:

పుంగనూరు పట్టణంలోని కోనేటి వద్ద ఉన్న శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం ఆశ్వయుజ శు క్లపక్ష త్రయోదశి సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు, క్రాంతి ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం తోమాల సేవలు చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో, పట్టువస్త్రాలతో సుందరంగా అలంకరించి మహా మంగళహారతి సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు టీటీడీ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు

# జర్మనీ పారిశ్రామిక దిగ్గజాలతో పీయూష్ గోయల్ భేటీ

**వాణిజ్యం, పెట్టుబడులు, అధునాతన తయారీలో సహకారంపై చర్చలు పరిశోధన సంస్థలు, భారతీయ శాస్త్రవేత్తలతో సమావేశాలు**

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:



భారత్--జర్మనీ మధ్య వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బెర్లిన్‌లో వరుస సమావేశాలు నిర్వహించారు. జర్మనీ ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, పరిశోధన సంస్థల ప్రతినిధులు, భారతీయ ప్రవాసులతో సమావేశాల అనంతరం అక్టోబర్ 23న తన రెండురోజుల అధికారిక పర్యటనను ముగించారు.

జర్మన్ ఫెడరల్ ఛాన్సలరీ ఆర్థిక, ద్రవ్య విధాన సలహాదారు, జీ7/జీ20 షెర్పా లెవిన్ హోలేతో గోయల్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఇరుదేశాల ఆర్థిక సహకారం, పెట్టుబడి సంబంధాల విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చించారు.

సీమెన్స్ హెల్తినీర్స్ సీఈఓ బెర్న్డ్ మోంటాగ్, బెర్టెల్స్‌మన్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు, బెర్టెల్స్‌మన్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీఈఓ కార్‌స్టెన్ కోస్‌ఫెల్డ్, వోక్స్‌వ్యాగన్, స్కోడా సంస్థలకు చెందిన హోల్గర్ పీటర్స్‌తో విడివిడిగా సమావేశమయ్యారు. వ్యాపార భాగస్వామ్యాలు, పెట్టుబడులు, పారిశ్రామిక సహకారాన్ని విస్తరించే అవకాశాలను పరిశీలించారు.

ప్రముఖ జర్మన్ పారిశ్రామిక పరిశోధన సంస్థల నాయకులతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో అధునాతన పారిశ్రామిక సాంకేతికతలు, ఆవిష్కరణల్లో సహకారంపై చర్చించారు. మంత్రి వెంట వెళ్లిన భారత వ్యాపార ప్రతినిధులు కూడా జర్మన్ పరిశ్రమలు, రంగాలవారీ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాల్లో పాల్గొని పరస్పర వ్యాపార అవకాశాలను పరిశీలించారు.

జర్మనీలో పనిచేస్తున్న భారతీయ శాస్త్ర, సాంకేతిక పరిశోధకులు, విద్యార్థులతో గోయల్ ముఖాముఖి నిర్వహించారు. ఎంపిక చేసిన ఫ్రాన్‌హోఫర్ ఇన్‌స్టిట్యూట్‌ల అధిపతులతో జరిగిన సమావేశంలో మైక్రోఎలక్ట్రానిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, పారిశ్రామిక ఆవిష్కరణలు, బ్యాటరీ సాంకేతికతలపై చర్చించారు. పరిశోధన సహకారంతో పాటు పరిశ్రమలు--విద్యాసంస్థల భాగస్వామ్యాలను బలోపేతం చేసే మార్గాలను పరిశీలించారు.

బెర్లిన్‌లోని భారతీయ ప్రవాసులతో మంత్రి సంభాషించారు. మీడియాతోనూ మాట్లాడారు. వాణిజ్యం, పెట్టుబడులు, అధునాతన తయారీ, శాస్త్రసాంకేతిక రంగాల్లో భారత్--జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్య విస్తరణకు ఈ సమావేశాలు ప్రాధాన్యతను చాటాయి

# గచ్చిబౌలిలో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్...
# డిజైనింగ్ నుంచి బ్రాండింగ్ వరకు ఆర్టిజన్లకు మార్గనిర్దేశం

**రుక్మాపూర్ లో పర్యావరణహిత చర్మశుద్ధి కర్మాగారాలు**
**టీజీఎల్ఐపీసీ సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ఔత్సాహిక ఎస్సీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు గచ్చిబౌలిలో ప్రత్యేకంగా కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ లో సుమారు వేయి మందికి ఉపాధి కల్పించేలా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యావరణహిత చర్మశుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్(టీజీఎల్ఐపీసీ) ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి, ఆర్టిజన్లను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఎస్సీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. అంతర్జాతీయ హంగులతో గచ్చిబౌలిలో హబ్ అండ్ స్పోక్ విధానంలో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్న సీఎఫ్‌సీ ద్వారా రాష్ట్రంలోని ఆర్టిజన్ల ఉత్పత్తులకు అదనపు విలువ(వాల్యూ యాడెడ్)ను జోడిస్తామన్నారు. డిజైనింగ్ మొదలు బ్రాండింగ్ వరకు వారికి మార్గనిర్దేశం చేస్తామన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, ఆర్మూర్ లో మైక్రో స్మాల్ ఎంటర్ ప్రైజెస్ క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం (ఎంఎస్ఈసీడీపీ) కింద ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో లిడ్ క్యాప్ కు ఎక్కడెక్కడ భూములు కేటాయించారు... వాటి ప్రస్తుత పరిస్థితి ఏంటనే అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన నివేదిక అందజేయాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, టీజీఎల్ఐపీసీ వీసీ అండ్ ఎండీ ప్రశాంత్ కుమార్, తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్ డా.ఆరేపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఏఐపీ వ్యవస్థ అభివృద్ధిలో కీలక మైలురాయి
# జలాంతర్గాములు నీటిలో ఎక్కువసేపు ఉండేందుకు దోహదం

**హజీరాలో 'సెట్టింగ్ టు వర్క్ ఫేజ్--2' ప్రారంభం**




**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
భారత నౌకాదళానికి చెందిన డీజిల్--ఎలక్ట్రిక్ జలాంతర్గాముల సామర్థ్యాన్ని పెంచే స్వదేశీ ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ (ఏఐపీ) వ్యవస్థ అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) పరిధిలోని నేవల్ మెటీరియల్స్ రీసెర్చ్ లేబొరేటరీ అభివృద్ధి చేసిన ఏఐపీ ఎనర్జీ మాడ్యూల్ 'సెట్టింగ్ టు వర్క్ (ఎస్‌టీడబ్ల్యూ) ఫేజ్--2' కార్యకలాపాలను శనివారం ప్రారంభించారు.
గుజరాత్‌లోని హజీరాలో ఉన్న లార్సెన్ అండ్ టుబ్రో ఏఎం నాయక్ హెవీ ఇంజినీరింగ్ కాంప్లెక్స్‌లో ఈ కార్యక్రమం జరిగింది. రక్షణ శాఖ కార్యదర్శి, రక్షణ పరిశోధన--అభివృద్ధి విభాగం కార్యదర్శి, డీఆర్‌డీఓ చైర్మన్ రాజేశ్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా వర్చువల్‌గా పాల్గొన్నారు. నౌకాదళ చీఫ్ ఆఫ్ మెటీరియల్స్ వైస్ అడ్మిరల్ బి.శివకుమార్, డీఆర్‌డీఓ నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.బాలమురళీకృష్ణ హజీరాలో కార్యక్రమానికి హాజరయ్యారు.ఏఐపీ వ్యవస్థ వాతావరణంలోని ఆక్సిజన్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, డీజిల్--ఎలక్ట్రిక్ జలాంతర్గాములు నీటి అడుగున ఎక్కువకాలం కార్యకలాపాలు నిర్వహించేందుకు తోడ్పడుతుంది. తద్వారా నౌకాదళ నీటి అడుగు కార్యాచరణ సామర్థ్యం మరింత బలోపేతం కానుంది.
ఈ సందర్భంగా రాజేశ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. స్వదేశీ ఏఐపీ కార్యక్రమాన్ని కార్యరూపంలోకి తీసుకురావడంలో శాస్త్రవేత్తల పట్టుదల, పరిశ్రమల సహకారం కీలకమని పేర్కొన్నారు. డీఆర్‌డీఓ బృందాలు, పారిశ్రామిక భాగస్వాములను అభినందించారు. ప్రతి దశలో పరీక్షలు, ధ్రువీకరణకు సహకరించిన భారత నౌకాదళ సేవలను ప్రశంసించారు.నౌకాదళం నిర్దేశించిన ప్రవేశపెట్టే గడువులకు అనుగుణంగా తదుపరి దశలను పూర్తి చేయాలని సూచించారు. హైడ్రోజన్, ఫ్యూయల్ సెల్ వ్యవస్థల నిర్వహణలో కఠినమైన భద్రతా ప్రమాణాలను ఎలాంటి రాజీ లేకుండా పాటించాలని స్పష్టం చేశారు.
తదుపరి దశలో ఏఐపీ ఎనర్జీ మాడ్యూల్‌ను విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేసి, నౌకాదళ విధివిధానాల ప్రకారం విస్తృత పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం 2027 ప్రారంభంలో కల్వరి తరగతి జలాంతర్గామిలో అనుసంధానించేందుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్‌కు అప్పగించనున్నారు.

# వరి కొయ్యల దహనం నివారణకు చర్యలు ముమ్మరం చేయాలి
# రైతులకు సకాలంలో యంత్రాలు అందించాలి



**అమృత్‌సర్, తరన్‌తారన్ సమీక్షలో సీఏక్యూఎం ఆదేశాలు**
**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
వరి పంట అవశేషాల దహనాన్ని అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు ముమ్మరం చేయాలని జాతీయ రాజధాని ప్రాంతం, పరిసర ప్రాంతాల వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) అధికారులను ఆదేశించింది. రైతులకు పంట అవశేషాల నిర్వహణ యంత్రాలు, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చూడాలని స్పష్టం చేసింది.సీఏక్యూఎం చైర్‌పర్సన్ రాజేశ్ వర్మ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం శనివారం పంజాబ్‌లోని అమృత్‌సర్, తరన్‌తారన్ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించింది. వరి కొయ్యలను పొలంలోనే నిర్వహించడం, సేకరించి ఇతర అవసరాలకు వినియోగించడం కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, మౌలిక వసతులను పరిశీలించింది. రెండు జిల్లాల్లో దహన ఘటనలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. వాటిని అరికట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని సూచించింది.
థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఇటుక బట్టీలు, అనుకూలమైన పరిశ్రమల్లో వరి పంట అవశేషాలను ఇంధనంగా గరిష్ఠంగా వినియోగించాలని కమిషన్ పేర్కొంది. ఆయా రంగాలు, పరిశ్రమల్లో వాస్తవ వినియోగాన్ని నిర్ధారించడం, క్రమం తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించడం కోసం రంగాలవారీగా నోడల్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించింది.
అధికారులు గ్రామాలు, రైతులను తరచూ సందర్శించాలని సూచించింది. పంట అవశేషాల నిర్వహణ సదుపాయాల గురించి సమాచారం ఇవ్వడంతోపాటు అవసరమైన యంత్రాలు రైతులకు సకాలంలో చేరేలా చూడాలని స్పష్టం చేసింది. రైతులు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, యంత్రాల సరఫరాదారులు, ఇతర భాగస్వాముల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని జిల్లా యంత్రాంగాలకు సూచించింది.
వరి కొయ్యల దహన ఘటనలు అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో తరన్‌తారన్ ఒకటిగా కొనసాగుతున్న నేపథ్యంలో.. ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని అక్కడి డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించింది. నివారణ, నిర్వహణ చర్యలను మరింత తీవ్రతరం చేయాలని పేర్కొంది. సమర్థమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించినా, విఫలమైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.
పర్యటనలో భాగంగా అమృత్‌సర్‌లో వరి పంట అవశేషాలను ఇంధనంగా వినియోగిస్తున్న పారిశ్రామిక సముదాయాన్ని బృందం సందర్శించింది. అక్కడి బాయిలర్‌లో వరి కొయ్యలతో తయారు చేసిన పెల్లెట్ల వినియోగాన్ని పరిశీలించింది. ఇటువంటి ప్రయోజనకర వినియోగ విధానాలను మరింత విస్తరించే అవకాశాలను అంచనా వేసింది.
పంట అవశేషాల నిర్వహణను రైతులకు సహకారం అందిస్తూ, వనరులను సద్వినియోగం చేసే సమగ్ర కార్యక్రమంగా చేపట్టాలని కమిషన్ స్పష్టం చేసింది. అందుబాటులో ఉన్న పరిష్కారాలను సమర్థంగా అమలు చేసి, వరి కొయ్యలను ఉత్పాదక అవసరాలకు మళ్లించడం ద్వారా దహన ఘటనలకు ముగింపు పలికేలా అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేయాలని సూచించింది.

# ఢిల్లీ కాలుష్య మూలాలను గుర్తించే 'ఆటల్' ప్రయోగశాల ప్రారంభం



**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24: ఢిల్లీ--**
ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యానికి కారణమవుతున్న మూలాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ అట్మాస్ఫెరిక్ కెమిస్ట్రీ అండ్ ఏరోసోల్ టాక్సిసిటీ అనాలిసిస్ లేబొరేటరీ' (ఆటల్--AATAL)ను కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రారంభించారు. ఈ తరహా సమగ్ర సదుపాయం ప్రపంచంలోనే మొదటిదని ఆయన పేర్కొన్నారు. 'మిషన్ మౌసమ్' కింద భారత ఉష్ణమండల వాతావరణ పరిశోధన సంస్థ (ఐఐటీఎం) ఢిల్లీ శాఖలో దీనిని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) సంఖ్యలను తెలియజేయడంతోపాటు, కాలుష్యంలో ఏ పదార్థాలు ఉన్నాయి? అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఏ మూలం ఎంత మేరకు కారణమవుతోంది? వాటివల్ల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావాలు పడవచ్చు? వంటి అంశాలను ఈ ప్రయోగశాల విశ్లేషిస్తుందని తెలిపారు. శాస్త్రీయ ఆధారాలతో సకాలంలో చర్యలు చేపట్టేందుకు ఇది దోహదపడుతుందన్నారు.
వాహనాల ఉద్గారాలు, పరిశ్రమలు, పంట వ్యర్థాలు--జీవవ్యర్థాల దహనం, నిర్మాణ పనులు, రహదారుల ధూళి, పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చే కాలుష్యాన్ని వేర్వేరుగా గుర్తించే సామర్థ్యం ఈ కేంద్రానికి ఉందని వివరించారు. ప్రారంభోత్సవ సమయంలో తెరపై కనిపించిన సమాచారం ప్రకారం.. అప్పటి ఢిల్లీ వాయు కాలుష్యంలో రవాణా రంగం వాటా సుమారు 25 శాతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి సమాచారం నిర్దిష్ట కాలుష్య మూలాలపై లక్ష్యితచర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.ప్రయోగశాలలోని అత్యాధునిక పరికరాలు సూక్ష్మ ధూళికణాలు (పీఎం2.5), వాయువులు, లోహాలు, విషపూరిత మూలకాలు తదితరాలను విశ్లేషిస్తాయి. కాలుష్య పదార్థాలు వాతావరణంలో ఎలా ప్రతిస్పందిస్తున్నాయి,ఎలారూపాంతరంచెందుతున్నాయి అనే అంశాలను కూడా పరిశోధిస్తాయి. ఈ వివరాలు ప్రజారోగ్యంపై సంభావ్య ప్రభావాలను అంచనా వేసేందుకు ఆరోగ్య సంస్థలకు తోడ్పడతాయని మంత్రి చెప్పారు.
ఐఐటీఎం అభివృద్ధి చేసిన 'ఎయిర్‌వైజ్' (AIRWISE) వ్యవస్థతో ఆటల్‌ను అనుసంధానించారు. ఈ వ్యవస్థ 400 మీటర్ల ప్రాదేశిక సూక్ష్మస్థాయిలో రాబోయే 72 గంటల గాలి నాణ్యత అంచనాలను అందిస్తుందని ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సచిన్ ఘుడే తెలిపారు. ఢిల్లీలోని ఆయా ప్రాంతాల్లో కాలుష్య స్థాయిలు, వాటికి కారణమయ్యే మూలాలను అంచనా వేసి ముందస్తు హెచ్చరికలు జారీ చేసేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం), కాలుష్య నియంత్రణ సంస్థలు ప్రధాన కాలుష్య మూలాలను గుర్తించి, చర్యలకు ప్రాధాన్యమివ్వడంతోపాటువాటిఫలితాలనుసమీక్షించేందుకు ఈ కేంద్రం శాస్త్రీయ ఆధారాలను అందించనుంది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కిందముందస్తుచర్యలుచేపట్టడానికీ సహాయపడనుంది.
వాయు కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ శాఖల సమన్వయం అత్యవసరమని జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. శాస్త్రీయ సంస్థలు, పర్యావరణ--ఆరోగ్య విభాగాలు, కాలుష్య నియంత్రణ, విపత్తు నిర్వహణ సంస్థలు కలిసి పనిచేసినప్పుడే పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయి చర్యలుగా మార్చగలమన్నారు.
కార్యక్రమంలో భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాస కుమార్, ఐఐటీఎం డైరెక్టర్ డాక్టర్ ఎ.సూర్యచంద్రరావు, భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మహాపాత్ర తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మహిళలకు విస్తృత అవకాశాలు కల్పించాలి

**క్షేత్రస్థాయి నుంచి అంతర్జాతీయ పోటీల వరకు నిరంతర ప్రోత్సాహం అవసరం**
**కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే**




**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
భారతదేశం క్రీడాశక్తిగా ఎదగాలంటే మహిళలు, బాలికలకు క్షేత్రస్థాయి నుంచి అత్యున్నత స్థాయి పోటీల వరకు అవకాశాలు కల్పించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల సహాయ మంత్రి రక్షా ఖడ్సే అన్నారు. అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ) 'ఏస్--2032' కార్యక్రమంలో భాగంగా న్యూఢిల్లీలోని ఢిల్లీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ (డీఎల్‌టీఏ) స్టేడియంలో శనివారం నిర్వహించిన మహిళా కోచ్‌ల శిక్షణ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు.
గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ క్రీడా ప్రతిభ ఉందని మంత్రి పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రతిభను గుర్తించి, అర్హత కలిగిన కోచ్‌లు, తగిన మౌలిక సదుపాయాలు, క్రమం తప్పకుండా పోటీలు, నిరంతర సహకారం అందించాలని సూచించారు. మహిళలకు క్రీడాకారిణులుగానే కాకుండా కోచింగ్, క్రీడా విజ్ఞానం, పరిపాలన, పోటీల నిర్వహణ వంటి రంగాల్లోనూ వృత్తిపరమైన అవకాశాలు విస్తరించాలన్నారు.
ఖేలో ఇండియా పరిధిలోని 'అస్మిత' మహిళా లీగ్‌లు వ్యవస్థీకృత క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతున్నాయని కార్యక్రమంలో ప్రస్తావించారు. 2021లో ప్రారంభమైన ఈ లీగ్‌లు ఇప్పటివరకు మూడు లక్షల మందికి పైగా మహిళలకు చేరువయ్యాయని తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు క్షేత్రస్థాయి కార్యక్రమాలను ఖేలో ఇండియా కేంద్రాలు, గుర్తింపు పొందిన అకాడమీలు, అత్యుత్తమ శిక్షణ కేంద్రాలతో అనుసంధానించాల్సిన అవసరాన్ని వివరించారు.
అర్హత కలిగిన మహిళా కోచ్‌ల సంఖ్యను పెంచడం, రాష్ట్రాలవ్యాప్తంగా శిక్షణ--ధ్రువీకరణ అవకాశాలను విస్తరించడం ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించారు. మహిళా కోచ్‌ల ప్రాతినిధ్యం పెరిగితే మరింత మంది బాలికలు క్రీడల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కోచ్‌లకు ఆచరణాత్మక శిక్షణ, అనుభవజ్ఞుల మార్గదర్శకత్వం, నిరంతర వృత్తి నైపుణ్యాభివృద్ధి అవసరమని అభిప్రాయపడ్డారు.
వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకున్నారు. తమిళనాడుకు చెందిన ప్రీతి శ్రీనివాసన్ క్షేత్రస్థాయి టెన్నిస్ అభివృద్ధి, క్రీడాకారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన మార్న్యు రిబా క్రీడాకారుల సమగ్ర వికాసంతోపాటు ఆటను ఆస్వాదించే వాతావరణం ఉండాలన్నారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన హర్జోత్ కౌర్ ప్రారంభ స్థాయి క్రీడాకారులకు ఫిట్‌నెస్ శిక్షణ మరింత సమగ్రంగా ఉండాలని పేర్కొన్నారు.
మహిళలు క్రీడల్లో కొనసాగేందుకు సురక్షిత వాతావరణం, క్రీడాకారుల సంక్షేమం, వృత్తిపరమైన జవాబుదారీతనం కీలకమని కార్యక్రమంలో స్పష్టం చేశారు. భద్రత, ప్రవర్తనా ప్రమాణాలు, క్రీడాకారుల రక్షణ విషయంలో కోచ్‌లు, క్రీడా సంఘాలు, పాలక సంస్థలు ఉమ్మడి బాధ్యత వహించాలని సూచించారు.
కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) మద్దతుతో చేపట్టిన 'ఏఐటీఏ ఏస్--2032' కార్యక్రమం కోచ్‌ల శిక్షణ, ప్రతిభ గుర్తింపు, అత్యున్నత స్థాయి క్రీడాకారుల తయారీ మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయనుంది. కార్యక్రమంలో డీఎల్‌టీఏ అధ్యక్షుడు రోహిత్ రాజ్‌పాల్, ఏఐటీఏ కోచింగ్ డైరెక్టర్ కవల్‌జీత్ సింగ్, డేవిస్ కప్ కోచ్ అశుతోష్ సింగ్, ఏఐటీఏ గౌరవ కార్యదర్శి సుందర్ అయ్యర్, కోశాధికారి దినేశ్ అరోరా, కోచ్ రాధికా కనిట్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు విస్తరించిన 'నషా ముక్త్ యువ' ఉద్యమం

**-సంప్రదాయ క్రీడలు.. గ్రామ సేవతో మాదకద్రవ్యాలపై చైతన్యం**
**దేశవ్యాప్తంగా 80 వేల మందికి పైగా భాగస్వామ్యం**



**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మై భారత్--జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'గ్రామ సేవ--సంప్రదాయ క్రీడా దినోత్సవం' నిర్వహించారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్--100 వారాల సంకల్ప్ అభియాన్' ఆరో వారంలో భాగంగా విద్యాసంస్థలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు చేపట్టారు.
ఎన్ఎస్ఎస్ డైరెక్టరేట్, 15 ప్రాంతీయ డైరెక్టరేట్ల సమన్వయంతో 160కి పైగా విద్యాసంస్థలు, వాటి దత్తత గ్రామాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. యువత, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు కలిపి 80 వేల మందికి పైగా పాల్గొన్నారు. రెండో నెల ఇతివృత్తమైన 'దృఢమైన యువత--వ్యసనరహిత యువత (శక్తి--సేవ)'కు అనుగుణంగా శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత, సమష్టి భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు.
సంప్రదాయ క్రీడల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, టగ్ ఆఫ్ వార్, కుస్తీ పోటీలు నిర్వహించారు. వీటిలో 21,500 మందికి పైగా పాల్గొన్నారు. గ్రామీణ యువతలో ఆరోగ్యకరమైన వినోదం, జట్టు స్ఫూర్తి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించేలా పోటీలు సాగాయి.
గ్రామ సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ పంచాయతీలు కలిసి గ్రామ వీధులను శుభ్రపరిచారు. ప్రజా బావులు, చేతిపంపుల పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. వీటిలో 19,800 మందికి పైగా పాల్గొని 'నేను కాదు--నీవు' అనే ఎన్ఎస్ఎస్ సేవా స్ఫూర్తిని చాటారు.
ఆరోగ్యకరమైన జీవన విధానం, మాదకద్రవ్యాల నివారణపై నిర్వహించిన సామాజిక అవగాహన కార్యక్రమాలు, యువత ఆధ్వర్యంలోని చర్చల్లో 18,600 మందికి పైగా భాగస్వాములయ్యారు. క్రీడలు, గ్రామ సేవా కార్యక్రమాల్లో 29,500 మందికి పైగా యువతులు పాల్గొనడం విశేషం.
క్షేత్రస్థాయి కార్యక్రమాలను మరింత మందికి చేరవేసేందుకు యువత 'ఎచ్చింద్థువీబిన్‌బఖు' హ్యాష్‌ట్యాగ్‌తో నాలుగు వేలకు పైగా సామాజిక మాధ్యమ పోస్టులు చేశారు. సంప్రదాయ క్రీడలు, గ్రామ సేవ, అవగాహన కార్యక్రమాల సమన్వయంతో విద్యాసంస్థలు--గ్రామీణ సమాజం మధ్య అనుబంధాన్ని బలోపేతం చేస్తూ, మాదకద్రవ్య రహిత వికసిత భారత్ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు.

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**
సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువుల్లోఅందుబాటులోఉన్ననీటి కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# విజయవాడలో జాతీయ సారస్ మేళా.. 630 స్టాళ్లలో భారతీయ సంస్కృతి వైభవం









**విజయవాడ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 24:**

భారతదేశంలోని వివిధ రాష్ట్రాల కళలు, హస్తకళలు, చేనేత ఉత్పత్తులు, సంప్రదాయ వంటకాలను ఒకే వేదికపై పరిచయం చేస్తున్న జాతీయ సారస్ మేళా విజయవాడలో సందర్శకులను ఆకర్షిస్తోంది. పున్నమి ఘాట్‌లో అక్టోబర్ 21 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఉత్పత్తులతో 630 స్టాళ్లు ఏర్పాటు చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ కళాకారులు తయారు చేసిన హస్తకళా వస్తువులు, చేనేత దుస్తులు, గృహాలంకరణ ఉత్పత్తులు ఈ మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌తో పాటు లడఖ్, పంజాబ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, నాగాలాండ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు చెందిన కళాబృందాలు తమ సంప్రదాయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలతో అలరిస్తున్నాయి. కూచిపూడి నృత్యం, భక్తి సంగీతం, జానపద ప్రదర్శనలు భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని చాటుతున్నాయి. గ్రామీణ మహిళా వ్యాపారులకు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌కు పరిచయం చేసే అవకాశం లభిస్తోంది. సాంస్కృతిక మార్పిడితో పాటు గ్రామీణ ఉపాధిని ప్రోత్సహించడం ఈ మేళా ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది.

# వల్లి కృష్ణకు విజయదశమి నంది అవార్డు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 24:**

విజయదశమి సందర్భంగా శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ఆధ్వర్యంలోరవీంద్రభారతిలోనిర్వహించిన కార్యక్రమంలో రివర్స్ రైటింగ్ కళాకారిణి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఉద్యోగిని వల్లి కృష్ణవిజయదశమినంది అవార్డును అందుకున్నారు. తెలంగాణ తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా వల్లి కృష్ణ మాట్లాడుతూ.. బ్యాంకు ఉద్యోగం నుంచి పదవీ విరమణ అనంతరం వివిధ



కళారంగాల్లో ప్రావీణ్యం సాధిస్తూ, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందినట్లు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణ, యాంకరింగ్‌తో పాటు ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగాలు చేసినట్లు



పేర్కొన్నారు. తన కళాసేవలను గుర్తించి విజయదశమి నంది అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉందని, శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కూచిపూడి గ్రేడ్ పరీక్షలకు 120 మంది విద్యార్థులు





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 24:**

రుద్ర కళాక్షేత్రం కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో అఖిల భారత కళా సాధన పరిషత్ నిర్వహిస్తున్న కూచిపూడి నాట్య విభాగం--2026 ద్వైవార్షిక గ్రేడ్ పరీక్షలు శనివారం హైదరాబాద్‌లోని శ్రీ అర్ధనారీశ్వర కూచిపూడి డాన్స్ అకాడమీలో విజయవంతంగా జరిగాయి. వివిధ స్థాయిల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు నాట్య గురువులు రాణి ప్రియ, ఎస్. భార్గవి, టి. సాయిప్రియల శిష్యులు సుమారు 120 మంది హాజరై తమ నాట్య ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రుద్ర కళాక్షేత్రం వ్యవస్థాపకులు మాచిరాజు రాజేష్ మాట్లాడుతూ.. కూచిపూడి వంటి శాస్త్రీయ కళలను చిన్ననాటి నుంచే క్రమబద్ధమైన శిక్షణతో అభ్యసించడం ఎంతో ముఖ్యమన్నారు. పరీక్షలు మార్కులు, గ్రేడ్‌లకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నిరంతర సాధన, నాట్య పరిజ్ఞానం, వేదికపై ప్రదర్శించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. కళను నేర్చుకోవడం నిరంతర సాధనతో కూడుకున్న ప్రక్రియ అని రాజేష్ పేర్కొన్నారు. గురువుల వద్ద నేర్చుకున్న అంశాలను విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ, పరీక్షల ద్వారా తమ అభ్యాసాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. కూచిపూడి కళను భవిష్యత్ తరాలకు అందించడంలో క్రమబద్ధమైన పరీక్షా విధానం ఉపయోగపడుతుందన్నారు.

పరీక్షల నిర్వహణలో శ్రీ అర్ధనారీశ్వర కూచిపూడి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు గెల్లంకి రాణి ప్రియ, సిబ్బంది, స్థానిక నాట్య గురువులు సమన్వయంతో వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూచిపూడి గ్రేడ్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, విద్యార్థులకు ప్రామాణికమైన శాస్త్రీయ నాట్య విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# భారతీయ కళాకారులకు జాతీయ గుర్తింపు.. 6,175 కళాఖండాల నుంచి ఎంపిక







**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 24:**

భారతీయ దృశ్యకళలు, చిత్రకళ, శిల్పకళలో ప్రతిభ కనబరిచిన కళాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. లలిత కళా అకాడమీ ఆధ్వర్యంలో అక్టోబర్ 21న నిర్వహించిన 65వ జాతీయ కళా ప్రదర్శన, మూడవ ప్రింట్ బియన్నాలే ఇండియా పురస్కార కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కళాకారులకు అవార్డులు అందజేశారు. జాతీయ కళా ప్రదర్శనకు 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 2,495 మంది కళాకారులు 6,175 కళాఖండాలను పంపించారు. వాటిలో 270 కళాఖండాలను ప్రదర్శనకు ఎంపిక చేయగా, 20 మంది కళాకారులకు అవార్డులు అందించారు. చిత్రకళ, శిల్పకళ, డ్రాయింగ్, ప్రింట్‌మేకింగ్ తదితర విభాగాల్లో కళాకారుల ప్రతిభను గుర్తించారు. కళ అనేది సమాజ చరిత్ర, జీవన విధానం, సంప్రదాయాలను ప్రతిబింబించే సృజనాత్మక మాధ్యమమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. గిరిజన చిత్రకళ నుంచి ఆధునిక కళా ప్రయోగాల వరకు విభిన్న కళారూపాలకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా భారతీయ కళా సంపద మరింత విస్తృత ప్రేక్షకులకు చేరువవుతోంది.

# సామాన్యుడు నుంచి అసమాన్య స్థాయి కి చేరిన అబ్దుల్ కలాం

**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 24:.**

సామాన్య మధ్య తరగతి కుటుంబం లో పుట్టి న్యూస్ పేపర్స్ వేస్తూ ఉన్నత విద్య అభ్యసించి రాష్ట్ర పతి గా దేశ అత్యున్నత స్థాయి కి ఎదిగిన అబ్దుల్ కలాం భారత జాతి గర్వించతగ్గ మహానీయుడు అని హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొని యాడారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై యువ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో అబ్దుల్ కలాం జయంతి సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ వివిధ రంగాల ప్రముఖులకు కలాం ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసి మాట్లాడారు అబ్దుల్ కలాం పురస్కార గ్రహీతలు కలాం నిజాయితీ క్రమ శిక్షణ ను స్ఫూర్తి గా గ్రహించాలి అని సూచించారు కేంద్ర ప్రభుత్వ పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ అబ్దుల్ కలాం మిజైల్ మాన్ ఆఫ్ ఇండియా గా భారత అంతరిక్ష ప్రయోగాలలో విశిష్ట సేవలు అందించిన గొప్ప శాస్త్ర వేత్త అని చెప్పారు ప్రభుత్వ ఉద్యోగుల జె ఏ సి నాయకుడు కేత శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించిన వేదిక పై నైషధం సత్యనారాయణ







కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ మణి సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ బి ఆర్ ఎస్ నాయకులు నాగేష్ ముదిరాజ్ సి హెచ్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొనగా సంస్థ అధ్యక్షులు వెంకట రమణ స్వాగతం పలికారు తొలుత ముద్ర డాన్స్ అకాడమీ హీరా మేఘన ,ఈషా అక్షిత డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ శిష్య బృందం కూచిపూడి నృత్యం భరత నాట్య అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి కొండల రావు బృందం సినీ గీతాలు ఆలపించారు











# భారతీయ వారసత్వానికి 'భారత్ పర్వ్' వేదిక.. నవంబర్‌లో సాంస్కృతిక ఉత్సవం



**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 24:.**

భారత దేశంలో ని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు,చేతివృత్తులు,వంటకాలు, సంగీతం, నృత్యాలను ఒకే వేదికపై పరిచయం చేసే భారత్ పర్వ్ కార్యక్రమాన్ని నవంబర్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నట్లు ఇన్‌క్రెడిబుల్ ఇండియా పండుగల క్యాలెండర్ పేర్కొంది.

భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన కళారూపాలు, వస్త్రధారణ, ఆహార సంస్కృతి, పండుగలు ఉన్నాయి. ఇటువంటి ఉత్సవాలు ఆయా ప్రాంతాల సంప్రదాయాలను ఇతర ప్రాంతాల ప్రజలకు పరిచయం చేస్తాయి. హస్తకళాకారులు,





చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించే అవకాశం కూడా లభిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ భావనను ప్రతిబింబించే ఇలాంటి కార్యక్రమాలు





సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు స్థానిక కళాకారుల జీవనోపాధికి తోడ్పడతాయి.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136